# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

మూడవ పాఠము

## నిర్ణాయక దృష్టికోణము: లేఖనము యొక్క లక్షణములు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్థకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ........ 1

దైవిక కర్తృత్వము ........ 2

**లేఖనము యొక్క శక్తి ........ 3**

ఉదాహరణలు ........ 3

అంతర్భావములు ........ 7

**లేఖనము యొక్క అధికారము ........ 8**

అధికారమును గూర్చిన వాదన ........ 9

అంతర్భావములు ........ 13

మానవ శ్రోతలు ........ 16

**లేఖనము యొక్క స్పష్టత ........ 16**

స్వభావం ........ 16

అంతర్భావములు ........ 18

**లేఖనము యొక్క అధికారము ........ 19**

రక్షణ ........ 20

నమ్మకమైన జీవనము ........ 21

అంతర్భావములు ........ 22

**లేఖనము యొక్క సమృద్ధి ........ 24**

ఉద్దేశ్యము ........ 24

అపార్థములు ........ 28

నిశ్శబ్దత ........ 29

ముగింపు ........ 32





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

మూడవ పాఠము

నిర్ణాయక దృష్టికోణము: లేఖనము యొక్క లక్షణములు

## ఉపోద్ఘాతం

ఇంచుమించు ప్రతి దేశములోను న్యాయస్థానములలో వ్రాతపూర్వక పత్రములు ఉపయోగించబడతాయి. రసీదులు, లేఖలు, ఒప్పందములు, ఒప్పుకోలులు, మరియు సాక్షులు ఇచ్చు వ్రాతపూర్వక కథనములు ఆధారములుగా ఉపయోగించబడతాయి. అయితే ఇట్టి పత్రములు మాత్రమే ఉండుట న్యాయస్థానములో చాలదు అని అందరికీ తెలుసు. వాటిని ప్రభావవంతముగా ఉపయోగించుటకు న్యాయవాదులు, న్యాయాధిపతులు, మరియు న్యాయ నిర్ణేతలు ఆ పత్రములలోని కొన్ని లక్షణములను లేక గుణములను తెలుసుకోవాలి. ఒక పత్రమును ఎవరు వ్రాశారు, దానిని ఎవరు పొందుకున్నారు, అది ఎప్పుడు వ్రాయబడింది, ఎందుకు వ్రాయబడింది మరియు దానిలో ఏమి ఉన్నది అని నేర్చుకొనుటకు మరియు స్థిరపరచుటకు ఎంతో సమయము వెచ్చించబడుతుంది. ఈ గుణములను తెలుసుకొనుట ఈ పత్రములను సరియైన రీతిలో ఉపయోగించుటకు కీలకమైయున్నది.

క్రైస్తవ నీతిశాస్త్రమును మనము అన్వేషించునప్పుడు కూడా ఇలాంటి విషయముల మీదే దృష్టిపెడతాము. నైతిక ప్రశ్న ఏది అయినప్పటికీ, మనము ఎల్లప్పుడూ పరిగణలోనికి తీసుకోవలసిన ఒక పత్రము ఉన్నది, దాని పేరు బైబిలు. అయితే మనము తీసుకొను నిర్ణయము మీద బైబిలు యొక్క ప్రభావము ప్రతి వ్యక్తికి భిన్నముగా ఉంటుంది. కొందరు క్రైస్తవులు నైతిక ప్రశ్నలకు పరిపూర్ణమైన జవాబులను ఇచ్చు ఎనలేని మరియు అధికారికమైన మూలముగా బైబిలు మీద పూర్తిగా ఆధారపడతారు. ఇతరులు దాని సలహాను గౌరవిస్తారుగాని జాగ్రత్తగా పరిశీలిస్తారు, ఇంకా ఇతరులు దానిని ఔచిత్యముకానిది అని, ఆధునిక లోకముతో పొంతనలేనిది అని ప్రక్కనపెడతారు. మరియు నీతిశాస్త్రములో బైబిలు యొక్క ఉపయోగమును గూర్చి ఈ విభిన్నమైన అవగాహనలన్నిటిలో ఒక విషయము మాత్రం సామాన్యమైనదిగా ఉన్నది: ఇవన్నీ కూడా బైబిలు లక్షణముల యొక్క విశ్లేషణ మీద ఆధారపడియున్నవి.

*బైబిలానుసారమైన నిర్ణయములను తీసుకొనుట* అను మన పాఠ్య క్రమములో ఇది మూడవ పాఠము. మరియు ఈ పాఠమునకు "లేఖనము యొక్క లక్షణములు" అను శీర్షికనిచ్చాము. మునుపటి పాఠములో మనము చూసినట్లు, దేవుని గుణమే మన అంతిమ ప్రామాణికత అయ్యున్నది, మరియు ఆయన వాక్యము యొక్క పొరపడనితనము దేవుని గుణమును మనకు బోధిస్తుంది కాబట్టి అది మనకు అధికారిక బయలుపరచబడిన ప్రామాణికత అయ్యున్నది. బైబిలు మనకు దేవుని గుణమును ఏ విధంగా బయలుపరుస్తుందో స్పష్టముగా చూచుటకు ఈ పాఠములో మనము లేఖనము యొక్క లక్షణముల మీద



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దృష్టిపెడదాము. నైతిక వివేచనలలో ఎల్లప్పుడూ ఒక వ్యక్తి దేవుని వాక్యమును ఒక పరిస్థితికి అనువర్తించుట భాగమైయుంటుంది అని మునుపటి పాఠములో మనము చూశాము. మరియు మనము నైతిక నిర్ణయములను తీసుకొనుచుండగా ఎల్లప్పుడూ మూడు ప్రాముఖ్యమైన పరిగణలను దృష్టిలో ఉంచుకోవాలని ఈ దృష్టికోణము మనకు తెలియజేస్తుంది: దేవుని వాక్యము అను ప్రామాణికత, పరిస్థితిని గూర్చిన వివరములు, మరియు వివేచనను చేయు వ్యక్తి. మనము ఈ మూడు పరిగణలను నీతిశాస్త్రములో నిర్ణాయక, పరిస్థితుల మరియు అస్తిత్వ దృష్టికోణములుగా గుర్తించాము.

ఈ పాఠములో మరొకసారి మనము నిర్ణాయక దృష్టికోణమును చూద్దాము, మరియు నైతిక నిర్ణయముల కొరకు సరియైన ప్రామాణికతలను అన్వేషిద్దాము. లేఖనము యొక్క లక్షణములను గూర్చిన మన సంభాషణను మనము రెండు భాగములుగా విభజిద్దాము: మొదటిగా, ప్రధానముగా దైవిక కర్తృత్వము, అనగా దాని శక్తి మరియు అధికారము వలన లేఖనము కలిగియున్న లక్షణములను పరిశోదిద్దాము. రెండవదిగా, ప్రధానముగా మానవ శ్రోతల కొరకు వ్రాయబడుట, అనగా దాని యొక్క స్పష్టత, అవసరత మరియు సమృద్ధి వలన లేఖనము కలిగియున్న లక్షణములను విశదీకరిద్దాము. లేఖనము యొక్క దైవిక కర్తృత్వమును చూస్తూ ఆరంభిద్దాము.

## దైవిక కర్తృత్వము

లేఖనము యొక్క దైవిక కర్తృత్వమును గూర్చి మనము మాట్లాడునప్పుడు, మనము తన ప్రజల కొరకు దేవుడిచ్చిన వాక్యమును చూస్తున్నాము మరియు అది "దేవుని వాక్యమైయున్నది" అను వాస్తవమును ఉద్ఘటించుచున్నాము. వాటి యొక్క దైవిక ప్రేరణలో నుండి ప్రధానముగా వెలికితీయబడు లేఖన లక్షణములను మనము విశదీకరించునప్పుడు, మనము రెండు విషయములను చూద్దాము: లేఖనము యొక్క శక్తి, మరియు లేఖనము యొక్క అధికారము. అవును, బైబిలు ప్రతి తరము కొరకు ఇవ్వబడిన దేవుని యొక్క శక్తివంతమైన, అధికారికమైన వాక్యము అని అనేకమంది ఇవాంజెలికల్ క్రైస్తవులు సహజముగానే గుర్తిస్తారు. అయినను, లేఖనము యొక్క లక్షణములకు సంబంధించిన అనేక విషయములను గూర్చి మనలో చాలామందిమి ఆలోచించియుండకపోవచ్చు. అయితే ఈ లక్షణములను మనము వివరముగా అర్థము చేసుకున్నప్పుడు బైబిలును నీతిశాస్త్రములో మరింత ప్రభావవంతముగా ఉపయోగించగలుగుతాము. కాబట్టి, లేఖనము యొక్క శక్తి వైపుకు మన దృష్టిని తిప్పుదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## లేఖనము యొక్క శక్తి

క్రైస్తవులముగా, మనము నీతిశాస్త్రము అను అంశమును ఆశ్రయించినప్పుడు, మనము కేవలం ఏవి మంచివో మరియు ఏవి చెడ్డవో కనుగొనుట పట్ల మాత్రమే ఆసక్తిని చూపము. నైతికముగా కొనియాడదగిన విధానములలో క్రియలు చేయుట ద్వారా, ఆలోచించుట ద్వారా మరియు భావించుట ద్వారా ఆ జ్ఞానమును అనువర్తించుకు కూడా మనము ఆసక్తిని కలిగియున్నాము. అయితే మనకు మంచి మరియు సరియైన అని తెలిసిన విషయములను అమలు చేయుటకు శక్తిని ఎక్కడ నుండి పొందుకుంటాము? ఈ అన్వేషణలో, లేఖనము యొక్క శక్తి మనకు బహుగా సహాయపడుతుంది. దేవుని యొక్క సజీవమైన మరియు క్రియాశీలకమైన వాక్యముగా, మనము ఏమి చేయాలో మాత్రమే బైబిలు మనకు తెలియజేయదు; నమ్ముటకు మరియు దేవుని సంతోషపరచు మరియు ఆయన ఆశీర్వాదములకు దారితీయు విధానములలో జీవించుటకు కూడా అది మనకు శక్తిని అనుగ్రహిస్తుంది. దేవుని వాక్యము యొక్క శక్తిని అనేక రూపములలో చూచుట ద్వారా మొదటిగా ఈ అంశమును పరిశీలన చేద్దాము, మరియు రెండవదిగా నైతికమైన నిర్ణయాలు తీసుకొనుటకు ఈ శక్తి కలిగియున్న అంతర్భావములను చూద్దాము.

### ఉదాహరణలు

మన మునుపటి పాఠములలో మనము చూసినట్లు, దేవుని వాక్యము అనేక రకములుగా ఉంటుంది. మరియు దేవుని వాక్యము లేఖన రూపమును దాల్చినప్పుడు కూడా అది శక్తిగలదైయున్నది అని బైబిలు సూచిస్తుంది. లేఖనము యొక్క శక్తిని కనుపరచుటకు మనము ప్రయత్నించుచుండగా, సృష్టి మీద దేవుని వాక్యము యొక్క శక్తిని మొదటిగా చూస్తూ ఆరంభిద్దాము. తరువాత, ఆయన ప్రవచన వాక్యము యొక్క శక్తిని చూద్దాము, ఆ తరువాత సువార్త ప్రకటన యొక్క శక్తిని చూద్దాము. చివరిగా, దేవుని వ్రాయబడిన వాక్యము లేక లేఖనముల యొక్క శక్తిని అన్వేషిద్దాము. సృష్టి మీద దేవుని వాక్యము యొక్క శక్తిని పరిశోధిస్తూ ఆరంభిద్దాము.

దేవుని వాక్యము యొక్క శక్తిని మనము పరిగణించినప్పుడు, సృష్టి మీద ఆయన వాక్యము ఏ విధంగా శక్తి కలిగియున్నదో ముందు చూచుట సహాయకరముగా ఉంటుంది. దీనిని అత్యంత సులువైన రీతిలో చూడగల ఒక చోటు ఆదికాండము 1వ అధ్యాయములోని సృష్టి వృత్తాంతము, అక్కడ దేవుడు మాట ద్వారా లోకమును సృజించాడు. ఈ అధ్యాయము అంతటిలో, దేవుడు చేసిన ఒకే ఒక్క పని మాట్లాడుట అయ్యున్నది. మరియు ఆయన పలికిన మాట ద్వారా, ఆయన సర్వ లోకమును సృజించాడు, క్రమపరచాడు, మరియు నింపాడు. కీర్తనలు 33:6 మరియు 9 ఈ వృత్తాంతమును గూర్చి ఇలా వ్యాఖ్యానిస్తుంది:

> యెహోవా వాక్కు చేత ఆకాశములు కలిగెను, ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను... ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను (కీర్తనలు 33:6, 9).

సృష్టి దినములలో దేవుడు పలికిన మాటకు గొప్ప శక్తి ఉండేది, ఎంత శక్తి అంటే ఆయన మాట సృష్టిని ఉనికిలోనికి తెచ్చింది. మాటలలో శక్తి ఉన్నది మరియు దేవుడు వాటిని తనకు నచ్చిన విధముగా ఉపయోగిస్తాడు అని దీని అర్థము కాదు. బదులుగా, దేవుడు తన ప్రకటనలను తన సొంత శక్తిని మోయు పాత్రలుగా ఉపయోగించుకుంటాడు. మానవుడు ఒక స్థలములో మేకును దిగగొట్టుటకు సుత్తిని ఉపయోగించినట్లుగా, తన కార్యములను చేయుటకు దేవుడు తన మాటలను సాధనములుగా ఉపయోగిస్తాడు.

రెండవదిగా, దేవునివాక్యము ప్రేరేపించబడిన ప్రవక్తల యొక్క నోటిలో నుండి వచ్చినప్పుడు కూడా శక్తిని కలిగియుంటుంది అని లేఖనములు స్పష్టము చేస్తాయి. యెషయా 55:10-11 ఈ ఆలోచనను నిర్ధారిస్తుంది. అక్కడ ప్రవక్త ఇలా వ్రాశాడు:

> వర్షమును హిమమును ఆకాశమునుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి ... చిగిర్చి వర్ధిల్లునట్లు చేయునో ఆలాగే నా నోటనుండి వచ్చువచనమును ఉండును. నిష్ఫలముగా నాయొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెరవేర్చును నేను పంపిన కార్యమును సఫలముచేయును (యెషయా 55:10-11).

ఈ వాక్యము దేవుని వాక్యము ఆయన నోటిలో నుండి వచ్చుటను గూర్చి మాట్లాడుచున్నప్పటికీ, నేపథ్యమును పరిశీలన చేస్తే దేవుడు ప్రవక్తయైన యెషయా యొక్క ప్రకటనను సూచించుచున్నాడు అని స్పష్టమవుతుంది. యూదా ప్రజలు యెహోవా నుండి వచ్చిన ఈ మాటను, సూటిగా దేవుని నోటి నుండి వినలేదుగాని, యెషయా ద్వారా విన్నారు. అయినను, యెషయా ఈ సందేశమును మాట్లాడినప్పుడు మరియు వ్రాసినప్పుడు అది శక్తివంతమైనదిగా ఉండెను; ఆయన ఉద్దేశ్యములను నెరవేర్చుట కొరకు అది దేవుని శక్తిని కలిగియుండెను.

మనము దేవుని వాక్యము యొక్క శక్తిని చూడగల మూడవ మార్గము ప్రేరేపించబడని ఆయన వాక్యము లేక సువార్త ద్వారా అయ్యున్నది. ప్రసంగీకులు పొరపడకుండా ప్రేరేపించబడినవారు కానప్పటికీ, సువార్త ప్రకటన ద్వారా దేవుడు కార్యములను చేస్తాడు అని తెలిపినప్పుడు క్రొత్త నిబంధన ఈ ఆలోచనను నిర్ధారిస్తుంది. ఉదాహరణకు, రోమా. 1:15-16లో, ప్రకటించబడిన సువార్త దేవుని శక్తిని కలిగియుంటుంది అని దేవుడు సూటిగా ప్రకటించాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> కాగా నావలననైనంతమట్టుకు ... సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను ... ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది (రోమా. 1:15-16).

ఇక్కడ పౌలు మనస్సులో ఉన్న సువార్త యేసు చేసిన క్రియలను గూర్చిన కొన్ని సత్యముల సంపుటి కాదు, లేక సువార్త కథనముల ద్వారా ప్రాతినిధ్యం వహించబడిన దేవుని శక్తి కూడా కాదు. సువార్త అనునది శక్తిగల దేవుని గూర్చినది అని, లేక తన శక్తితో దేవుడు చేసిన కార్యములను గూర్చినది అని అతడు ఉద్దేశించలేదు. బదులుగా, ప్రజలను విశ్వాసములోనికి నడిపించుటకు దేవుడు ప్రసంగమును ఉపయోగించుకుంటాడు కాబట్టి సువార్త ప్రకటన శక్తిగలది అని పౌలు తెలియజేశాడు.

1 కొరింథీ. 1:18లో పౌలు ఇలాంటి వ్యాఖ్యనే చేశాడు, అక్కడ అతడు ఇలా వ్రాశాడు:

> సిలువనుగూర్చిన వార్త, నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి (1 కొరింథీ. 1:18).

ఇక్కడ పౌలు స్వయంగా సందేశమును గూర్చి మాట్లాడుతున్నాడుగాని, సందేశమునకు సంబంధించిన చారిత్రిక వాస్తవములను గూర్చి కాదు అని మరొకసారి గమనించండి. ఆచరణాత్మకముగా, ప్రజలు సువార్త ప్రకటనల యొక్క సత్యమును అంగీకరించరు, అయితే అదే సమయములో, మానవాళిని రక్షించినందుకు దేవుని మూర్ఖునిగా ఎంచరు. బదులుగా, సువార్త సందేశము యొక్క కథనములను వారు వాస్తవములుగా ఎంచరు కాబట్టి ప్రజలు దానిని మూర్ఖత్వముగా పరిగణిస్తారు. అది వారికి ఒక కట్టుకథ వలె, లేక ఒక అబద్ధము వలె అనిపిస్తుంది, మరియు సరిగా ఆలోచన చేయు ఏ ఒక్కడు కూడా దానిని నమ్మడు అని వారు ఆలోచిస్తారు. ఈ కారణము చేత సువార్త అవిశ్వాసులకు వెఱ్ఱితనముగా ఉన్నది. అయితే ఈ సందేశమును నమ్ము ప్రజలకు, సువార్త ప్రకటన దేవుని శక్తి అయ్యున్నది ఎందుకంటే దాని ద్వారా దేవుడు వారిని సత్యము యొక్క రక్షించు జ్ఞానములోనికి నడిపిస్తాడు.

దేవుని వాక్యము సృష్టి మీద, ప్రవచన వాక్యము మీద మరియు పొరపాటులు గల సువార్త ప్రకటన మీద కూడా శక్తి కలిగి ఉన్నది అని గ్రహించాము కాబట్టి, వ్రాయబడిన దేవుని వాక్యమైన బైబిలు యొక్క శక్తిని అర్థము చేసుకొనే స్థితిలో ఇప్పుడు మనము ఉన్నాము.

లూకా 16లో లాజరు మరియు ధనవంతుని గూర్చిన సుపరిచితమైన కథను చెప్పినప్పుడు యేసు స్వయంగా వ్రాయబడిన వాక్యము యొక్క శక్తిని తెలియపరిచాడు. ధనవంతుడు మరణించినప్పుడు, అతడు నరకము నుండి పైకి చూసి లాజరు అబ్రాహాము రొమ్ము యొద్ద విశ్రాంతిని పొందుటను చూశాడు అని మీకు గుర్తుండే ఉంటుంది. తన కుటుంబము కూడా నరకములో నాశనమవుతుంది అని చింతించిన ధనవంతుడు, లాజరును మరణములో నుండి లేపి ధనవంతుని యొక్క కుటుంబమునకు మారుమనస్సును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రకటించుటకు పంపాలని అబ్రాహామును కోరాడు. లూకా 16:29-31లో అబ్రాహాము యొక్క జవాబును మనము చదువుతాము:

> మోషేయు ప్రవక్తలును ఉన్నారు; వారి మాటలు వినవలెనని అతనితో [చెప్పెను] ... మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు విననియెడల మృతులలోనుండి ఒకడు లేచినను వారు నమ్మరని అతనితో చెప్పెనసెను (లూకా 16:29-31).

ఈ వాక్యములోని కనీసం రెండు విషయములను మనము చర్చించాలి. మొదటిగా, అబ్రాహాము లేఖనమును గూర్చి మాట్లాడుతున్నాడు. అతడు మోషే మరియు ప్రవక్తలను గూర్చి, వ్యక్తిగతముగా మాట్లాడుచున్న సజీవమైన ప్రజలుగా సంబోధించలేదుగాని, దేవుని వ్రాయబడిన వాక్యమైన బైబిలు యొక్క రచయితలుగా మాట్లాడుటను కొనసాగించుచున్న వారిగా సంబోధించాడు. తమ భూలోక జీవితములలో మాట్లాడుటకు దేవుడు వారిని ప్రేరేపించినప్పుడు మోషే మరియు ప్రవక్తల యొక్క మాటలు శక్తిగలవిగా ఉన్నట్లే, వ్రాతపూర్వకముగా కూడా అవి శక్తిగలవిగా కొనసాగాయి.

రెండవదిగా, లేఖనములో వ్రాయబడిన మాటలు, దేవుని ప్రేరేపిత ప్రవక్తల ద్వారా వ్రాయబడిన మాటలు, ఒకడు మరణములో నుండి తిరిగిలేచి వచ్చి మాట్లాడుట అను అద్భుతమైన ఆశ్చర్యకార్యమును పోలిన విధముగానే ప్రజలను మారుమనస్సులోనికి నడిపించునంత శక్తిగలవైయున్నవి. అనేక విధాలుగా, లేఖనము యొక్క శక్తిని గూర్చి బైబిలులో కనిపించు అత్యంత అమోఘమైన కథనములలో ఈ వాక్యభాగము ఒకటైయున్నది. ఒకరు మరణములో నుండి తిరిగిలేచుటను కనులారా చూచుట ఎంతో ప్రభావవంతమైన అనుభవమైయున్నది అని మనమంతా గుర్తిస్తాము. దానిలో జీవితములను మార్చగల శక్తి ఉన్నది. అయితే ఇక్కడ యేసు మరణములో నుండి పునరుత్థానమును చూచుట కంటే బైబిలును చదువుట ఎక్కువ శక్తిని కలిగియున్నది అని సూచించాడు. 2 తిమోతి 3:14-15లో ఇలా వ్రాస్తూ అపొస్తలుడైన పౌలు ఈ ఆలోచనను ఉద్ఘాటించాడు:

> క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖనము[లు]... (2 తిమోతి 3:14-15).

లేఖనమును అధ్యయనము చేయుట ప్రసంగమును పోలియున్నది ఎందుకంటే రక్షణ కొరకు కావలసిన అవగాహనను మరియు విశ్వాసమును దేవుడు ప్రజలకు అనుగ్రహించుటకు ఇది ఒక మార్గమైయున్నది. ప్రకటించబడిన వాక్యము దేవుని శక్తిని మోయు విధముగానే, బైబిలు కూడా ఆయన శక్తిని కలిగియున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అంతర్భావములు

సృష్టిలో, ప్రేరేపిత ప్రవచన వాక్యములో, పొరపాటులుగల ప్రసంగములో, మరియు బైబిలులో దేవుని వాక్యము యొక్క శక్తిని గూర్చి మనము పొందుకొనిన ఈ అవగాహనతో, నైతికమైన నిర్ణయాలను తీసుకొను ప్రక్రియలో ఈ విషయముల యొక్క అంతర్భావములను విశ్లేషించు స్థితిలో మనము ఉన్నాము.

దేవుని వాక్య శక్తి యొక్క ఆచరణాత్మక అంతర్భావములను గూర్చి మాట్లాడు ఒక వాక్యభాగము హెబ్రీ. 4:12-13 అయ్యున్నది:

> ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై ... హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు (హెబ్రీ. 4:13).

ఇక్కడ దేవుని వాక్యము సజీవమైనది మరియు బలముగలది అని హెబ్రీ పత్రిక రచయిత మాట్లాడుతున్న విధానమును గమనించండి. అది ఎలాంటి ప్రభావము లేని స్తబ్దమైన సమాచార సంపుటి కాదు. భిన్నముగా, మనము దేవుని వాక్యమును ఆశ్రయించినప్పుడు, దానిని మనము క్రియాశీలమైన సజీవమైన దేవుడు కోరు వాటిని సాధించు శక్తిగలిగినదిగా చూడాలి. మరియు నీతిశాస్త్ర విభాగములో దేవుని వాక్యము ఏమి చేస్తుంది? ఈ వాక్యభాగము తెలియజేయుచున్నట్లు, దేవుని వాక్యము మన హృదయములను శోధిస్తుంది. అది మన లోతైన ఆలోచనలను మరియు ఉద్దేశములను విశ్లేషించగల శక్తిగలది. అది మనలను శిక్ష నుండి తప్పించి పరిశుద్ధమైన, నైతిక జీవితములను జీవించుటకు మనకు శక్తిని అనుగ్రహించగలదు. 2 తిమోతిలో మనము ఇంతకు ముందు చదివిన వాక్యభాగమును పౌలు కొనసాగించిన విధానమును వినండి: 2 తిమోతి 3:15-17లో అతడు ఇలా వ్రాశాడు:

> క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖనము[లు]... దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:15-17).

మనలను క్రీస్తునందు ఆరంభ విశ్వాసములోనికి నడిపించుటకు మాత్రమే బైబిలు శక్తిగలది కాదు. దేవుని స్వరముగా, మనలను "ప్రతి సత్కార్యము" కొరకు సిద్ధపరచు శక్తి కూడా లేఖనమునకు ఉన్నది. మనకు విశ్వాసమును మరియు జ్ఞానమును అనుగ్రహించుటకు, మరియు మనము నైతికమైన ఎంపికలను ఎదుర్కొనునప్పుడు, మంచిని ఎన్నుకొని, చెడును విసర్జించు విధముగా మన స్వభావములను మార్చుటకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనకు విశ్వాసమును మరియు జ్ఞానమును ఇచ్చుటకు పరిశుద్ధాత్మ లేఖనములను ఉపయోగించుకుంటాడు.

చాలాసార్లు నైతికమైన జీవితములను జీవించుటకు వారు చేయు ప్రయత్నములలో క్రైస్తవులు విసిగిపోతుంటారు. మంచిని మరియు సరియైన విషయములను చేయుటకు వారు నిస్సహాయులుగాను, బలహీనులుగాను ఉంటారు. అట్టి పరిస్థితులలో లేఖనములను నేర్చుకొనుట, వాటిని జ్ఞాపకము చేసుకొనుట, లేఖనములను ధ్యానించుట వ్యర్థమైన పనికాదు అని తెలుసుకొనుట గొప్ప ప్రోత్సాహమును కలిగిస్తుంది. అది ఒక నైతిక మార్గదర్శిని చదువుటను మించిన పని అయ్యున్నది. బదులుగా, లేఖనములోని దేవుని వాక్యము మనము దేవుని కొరకు జీవించునట్లు మనలను బలపరుస్తుంది. దేవుని వాక్యమును తరచుగా అధ్యయనం చేయుట మరియు ధ్యానించుట ఎల్లప్పుడూ ఆయన ఉద్దేశ్యములను నెరవేర్చగల దేవుని శక్తితో మనలను అనుబంధములోనికి నడిపిస్తుంది. ఈ విధముగా, లేఖనము యొక్క శక్తి క్రైస్తవ నీతిశాస్త్రమునకు ప్రాముఖ్యమైయున్నది.

## లేఖనము యొక్క అధికారము

దైవికమైన ప్రేరణలో నుండి వెలువడు బైబిలు యొక్క రెండవ గుణము లేఖనము యొక్క అధికారము అయ్యున్నది. బైబిలు దైవికముగా ప్రేరేపించబడినది కాబట్టి, అది దేవుని అధికారమును కలిగియున్నది. ఒక విధముగా, లేఖనము ప్రతి తరమువారికి దేవుని స్వరము, ఆయన సజీవమైన, క్రియాశీల వాక్యము అయ్యున్నది అని కనుపరచుట ద్వారా మనము ఈ అధికారమును ఇంతకు ముందే రుజువు చేశాము. దేవునికి సర్వాధికారము ఉన్నది; కాబట్టి, ఆయన ఎప్పుడు మరియు ఎలా మాట్లాడినా, ఆయన మాటలు విను ప్రతిఒక్కరు ఆయనకు విధేయత చూప బద్ధులైయున్నారు. ప్రత్యక్షత అంతా నిర్ణాయకమైనదైయున్నది అని చెప్పినప్పుడు మొదటి పాఠములో మనము ఇదే ఆలోచనను ప్రతిపాదించాము, ఎందుకంటే నైతికతకు అంతిమ ప్రామాణికత అయ్యున్న దేవుని గూర్చి అది మనకు బోధిస్తుంది.

ఏది ఏమైనా, బైబిలు దాని అధికారమును గూర్చి ఏ విధంగా మాట్లాడుతుంది అని చూచుట, మరియు ఈ అధికారమునకు కొన్ని నైతిక అంతర్భావములను చూచుట సహాయకరముగా ఉంటుంది. మనము మొదటిగా అధికారమును గూర్చి బైబిలు చేయు వాదనను చూద్దాము, తరువాత మన జీవితముల కొరకు ఈ వాదన యొక్క అంతర్భావములను చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అధికారమును గూర్చిన వాదన

బైబిలు దాని కొరకు అది కనీసం రెండు మార్గములలో దైవిక అధికారమును వాదిస్తుంది. మొదటిగా, అది దాని అధికారమును గూర్చి చారిత్రిక ఉదాహరణలను ఇస్తుంది. మరియు రెండవదిగా, అది స్పష్టముగా అధికారమును గూర్చి వాదిస్తుంది. బైబిలు అధికారము యొక్క చారిత్రిక ఉదాహరణలను మనము మొదటిగా మాట్లాడదాము.

మనము ఈ పాఠములో ఇంతకుముందు చూసిన విధముగా దేవుని యొక్క పలుకబడిన మాట మరియు దేవుని యొక్క వ్రాయబడిన వాక్యమునకు మధ్య ఉన్న దగ్గర సంబంధమును మనము జ్ఞాపకము చేసుకొనునప్పుడు, దేవుని వాక్యము యొక్క అధికారము స్వయంగా బైబిలుకు అనువర్తించబడు అనేక ఉదాహరణలను బైబిలు ఇచ్చు పలు విధానములను మనము చూడవచ్చు. బైబిలులో నమోదు చేయబడిన ఆదిమ చరిత్రలో, దేవుడు మానవాళితో సూటిగా మాట్లాడాడు, మరియు ఆయన మాటలు అధికారమును కలిగియుండినవి. ఉదాహరణకు, ఆదికాండము 2-3లో సృష్టి మరియు పతనమును గూర్చిన కథనములో, ఏదెను తోటను సాగు చేయమని మరియు నిషేధించబడిన ఫలమును తినవద్దని దేవుడు మానవునికి ఆజ్ఞాపించాడు. అయితే హవ్వ దేవుడు మాట్లాడిన మాటకు బదులుగా సర్పము మాట్లాడిన మాటను వినుటకు నిర్ణయించుకున్నది, తద్వారా దేవుని వాక్యము యొక్క అధికారమును తిరస్కరించింది. తరువాత ఆదాము దేవుని వాక్యమునకు బదులుగా హవ్వ పలికిన మాటను వినుటకు నిర్ణయించుకొని, దేవుని అధికారమును తిరస్కరించాడు. అయితే దేవుని వాక్యము యొక్క అధికారము అక్కడ నాశనము చేయబడలేదు. భిన్నముగా, ఆదామును మరియు హవ్వను, మరియు సర్వసృష్టిని వారితో కూడా శిక్షించుట ద్వారా దేవుడు పలుకబడిన తన మాట యొక్క అధికారమును అమలు చేశాడు.

తరువాత, మోషే దినములలో, దేవుడు తాను పలికిన మాటలను వ్రాతపూర్వకముగా భద్రపరిచాడు. పది ఆజ్ఞలు ఏమిటో మోషేకు చెప్పుటకు బదులుగా, ఆయన ఈ ఆజ్ఞలను రాతిపలకల మీద వ్రాశాడు. ఆయన మోషేకు అనేక ఇతర ఆజ్ఞలను ఇచ్చి ఆ మాటలను వ్రాతపూర్వకముగా నమోదు చేయమని మోషేను ఆజ్ఞాపించాడు. ఈ నివేదికలు నిర్గమకాండము 24లో మనము చదువు నిబంధన గ్రంథములో ఉన్నాయి. అవి తన ప్రజలతో దేవుడు చేసిన నిబంధనలోని నియమములైయున్నవి, మరియు అవి దేవుని అధికారమును మాత్రమే కలిగియుండలేదుగాని, విధేయులను దీవించి మరియు అవిధేయులను శపించుట ద్వారా ఆ నియమములను శక్తితో అమలుచేయు వాగ్దానమును కూడా కలిగియుండినవి. నిర్గమ. 24:4-8లోని ఈ కథనమును వినండి:

> మరియు మోషే యెహోవా మాటలన్నిటిని వ్రాసి … నిబంధన గ్రంథమును తీసికొని ప్రజలకు వినిపింపగా వారు – యెహోవా చెప్పినవన్నియు చేయుచు విధేయులమై యుందుమనిరి. అప్పుడు మోషే రక్తమును తీసికొని ప్రజలమీద ప్రోక్షించి—ఇదిగో యీ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సంగతులన్నిటి విషయమై యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని చెప్పెను (నిర్గమ. 24:4-8).

దేవుడు పలికిన మాట వ్రాయబడిన ఆయన వాక్యమునకు ఆధారమైయున్నది అని, మరియు వ్రాయబడిన వాక్యము ఆయన ప్రజలు విధేయత చూప బద్ధులైయున్న దేవుని అధికారిక నిబంధన పత్రమైయున్నది అని ఈ నివేదికలో మనము కనుగొంటాము.

అనేక శతాబ్దముల తరువాత, లేఖనములో వ్రాయబడిన విషయములను దేవుని ప్రజలు తిరస్కరించినప్పుడు, వారిని యుద్ధములో మొత్తుటకు దేవుడు అన్య దేశములను పంపాడు. ఈ కాలములో యెషయా పరిచర్య చేశాడు, మరియు యెషయా 42:24లో ఈ మాటలను వ్రాశాడు:

> యెహోవాకు విరోధముగా మనము పాపము చేసితిమి వారు ఆయన మార్గములలో నడవనొల్లకపోయిరి ఆయన ఉపదేశమును వారంగీకరింపకపోయిరి, యాకోబును దోపునొమ్ముగా అప్పగించినవాడు, దోచుకొనువారికి ఇశ్రాయేలును అప్పగించినవాడు యెహోవాయే గదా? (యెషయా 42:24).

ఏదెను తోటలో తన వాక్యమును అమలు చేయుటకు దేవుడు సంకోచించని విధముగానే, యెషయా దినములలో దేవుడు తన వాక్యమును అమలు చేయుటకు సంకోచించలేదు. కాని ఈ సారి, దేవుని "ధర్మశాస్త్రము" అను వాక్యము ఉల్లంఘించబడింది. అది దేవునికి మరియు ఆయన ప్రజలకు మధ్య వ్రాయబడిన నిబంధన మాటలు కలిగియున్న లేఖనమైయున్నది. దేవుడు పలికిన వాక్యము అధికారిక ప్రత్యక్షత అయ్యుండిన విధముగానే, ఆయన వ్రాయబడిన వాక్యము కూడా అయ్యున్నది.

క్రొత్త నిబంధన కూడా దానిలోని ఉదాహరణల ద్వారా లేఖనము యొక్క అధికారమును నిర్ధారిస్తుంది. ఉదాహరణకు, యోహాను 17:12లో వలె తన క్రియలను సమర్థించుటకు మరియు వివరించుటకు యేసు తరచుగా లేఖనమును ఉపయోగించాడు, అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> నేను వారియొద్ద ఉండగా నీవు నాకు అనుగ్రహించినవారిని నీ నామమందు కాపాడితిని; నేను వారిని భద్రపరచితిని గనుక లేఖనము నెరవేరునట్లు నాశన పుత్రుడు తప్ప వారిలో మరి ఎవడును నశింపలేదు (యోహాను 17:12).

యేసు నమ్మకమైన తన పదకొండు మంది శిష్యులను ఆయనను అప్పగించిన ఇస్కరియోతు యూదాతో వ్యత్యాసపరచాడు. మరియు ఈ వ్యత్యాసములో ఆయన పన్నెండుమందిని భద్రపరచుట మరియు ఒకనిని కోల్పోవుట రెండూ లేఖనమునకు అనుగుణంగా జరుగుచున్నవి అని ఆయన సూచించాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అపొస్తలులు కూడా బైబిలు అధికారము మీద తమ నమ్మకమును కనుపరచారు. ఉదాహరణకు, క్రైస్తవులు పగతీర్చుకొనకూడదు అని రుజువుచేయుటకు పౌలు లేఖనములను ఉపయోగించాడు. రోమా 12:19లో అతడు ఇలా వ్రాస్తున్నాడు:

> ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి– పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడి యున్నది (రోమా. 12:19).

పగతీర్చుకొనుటను దేవునికి ఆపాదించునప్పుడు పాత నిబంధన అధికారము కలిగియున్నది అని పౌలు యొక్క వాదన ఊహిస్తుంది. కాబట్టి, తన శ్రోతలను పాత నిబంధనకు నైతిక బాధ్యత చూపవలసినవారిగా చేయుట ద్వారా, లేఖనము క్రొత్త నిబంధన విశ్వాసులకు కూడా వర్తించు దేవుని అధికారికమైన వాక్యమైయున్నది అను తన నమ్మకమును పౌలు కనుపరచాడు.

ఉదాహరణల ద్వారా దాని అధికారమును రుజువు చేయుటతో పాటుగా, స్పష్టమైన కథనములను ఇచ్చుట ద్వారా కూడా బైబిలు దాని యొక్క అధికారమును రుజువు చేస్తుంది. బైబిలు యొక్క అధికారమును గూర్చి మాట్లాడు అత్యంత సుపరిచితమైన వాక్యభాగము 2 పేతురు 1:19-21లో ఉన్నది, అక్కడ పేతురు ఇలా వ్రాశాడు:

> మరియు ఇంతకంటె స్థిరమైన ప్రవచనవాక్యము మనకున్నది ... దానియందు మీరు లక్ష్యముంచినయెడల మీకు మేలు ... ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింప బడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:19-21).

పాత నిబంధనలోని ప్రవచన రచనలు మన దినమున కూడా అధికారికమైనవిగా కొనసాగుచున్నాయి అని ఇక్కడ పేతురు సూచించాడు. ఈ ప్రవచనములు దేవుని ద్వారా ప్రేరేపించబడినవి మరియు అధికృతమైనవి కాబట్టి, అవి మనము "లక్ష్యముంచవలసిన" నైతిక ప్రామాణికతను రూపొందిస్తాయి. అనగా, ప్రవక్తలు వ్రాసిన విషయములను మనము నమ్మాలి, మరియు వారు ఆజ్ఞాపించిన విషయములకు విధేయత చూపాలి.

పాత నిబంధన ఇప్పటికీ దేవుడు మనకు అనుగ్రహించిన అధికారిక ఆజ్ఞ అయ్యున్నది అని యాకోబు కూడా స్పష్టము చేశాడు. యాకోబు 2:10-11లో అతడు వ్రాసినట్లు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞవిషయములో తప్పి పోయినయెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగును; వ్యభిచరింపవద్దని చెప్పినవాడు నరహత్యచేయ వద్దనియు చెప్పెను (యాకోబు 2:10-11).

ఈ విషయమును ఉద్ఘాటించుటకు యాకోబు ఎంత దూరము వెళ్లాడో గమనించండి. మొదటిగా, వ్రాయబడిన ధర్మశాస్త్రము ఇప్పటికీ అందరికీ వర్తిస్తుంది అని అతడు ఉద్ఘాటించాడు. దానిని ఉల్లంఘించువారు అపరాధులు. రెండవదిగా, లేఖనము యొక్క కొనసాగు అధికారమును యాకోబు ఆజ్ఞాపించినవాని యొక్క, అనగా దేవుని యొక్క అధికారము మీద ఆధారితము చేశాడు. బైబిలు ఇప్పటికీ దేవుని వాక్యము అయ్యున్నది కాబట్టి, అది దేవుని అధికారమును కలిగియుంటుంది.

క్రొత్త నిబంధన యొక్క అధికారమును గూర్చిన వాదనలను కూడా మనము చూస్తాము. ఉదాహరణకు, యోహాను 13:20లో ఇలా సెలవిస్తూ యేసు తన అపొస్తలులకు అధికారమును ఇచ్చాడు:

> నేనెవని పంపుదునో వాని చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనువాడగును; నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవానిని చేర్చుకొనువాడగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను (యోహాను 13:20).

అపొస్తలులు ఈ అధికారమును మాట్లాడు విషయములో మాత్రమే ఉపయోగించలేదుగాని, ఇప్పుడు మనము కలిగియున్న క్రొత్త నిబంధనలోని పత్రములను వ్రాయుటకు కూడా ఉపయోగించారు. ఇది క్రొత్త నిబంధనలో వారు వ్రాతపూర్వకముగా ఆజ్ఞలను ఇచ్చిన ప్రతి చోట స్పష్టమవుతుంది, ఉదాహరణకు, 2 థెస్స. 3:6లో పౌలు ఇలా వ్రాశాడు:

> సహోదరులారా, మావలన పొందిన బోధన ప్రకారముకాక అక్రమముగా నడుచుకొను ప్రతి సహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించుచున్నాము (2 థెస్స. 3:6).

ఇక్కడ పౌలు సూటైన వ్రాయబడిన ఆజ్ఞను ఇచ్చాడు మరియు అది యేసు క్రీస్తు ఇచ్చిన అధికారమును కలిగియున్నది. అపొస్తలులు ఈ పద్ధతిని విశేషముగా ఉపయోగించారు; తమ హెచ్చరికలను వ్రాతపూర్వకముగా అందించుటకు వారు తరచుగా తమ అధికారమును ఉపయోగించారు. క్రొత్త నిబంధనలో అపొస్తలులు వ్రాసిన లేక ఆమోదించిన పత్రములు ఉన్నాయి కాబట్టి, అవి అపొస్తలుల అధికారమును, అనగా స్వయంగా క్రీస్తు యొక్క అధికారమును కలిగియుంటాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అంతర్భావములు

లేఖనములు వాటి యొక్క అధికారమును స్వయంగా రుజువు చేస్తాయి అని ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు ఈ ఆలోచన యొక్క కొన్ని అంతర్భావములను మనము క్లుప్తంగా చూడాలి. అత్యంత సులభముగా, లేఖనము దేవుని అధికారమును కలిగియున్నది కాబట్టి, మన ఎంపికలు, క్రియలు, ఆలోచనలు మరియు భావనలన్నిటిని దానికి అనుగుణ్యము చేయు నైతిక బాధ్యత మనకు ఉన్నది. నైతిక ప్రవర్తన "దేవుని వాక్యమును పాటించుట"కు సమానముగా ఉన్నది అని మనము చెప్పవచ్చు. మరియు దేవుని వాక్యమును పాటించుటను కనీసం రెండు మార్గములలో మనము చేయాలి: లేఖనములోని ఆజ్ఞలన్నిటిని పాటించుట ద్వారా మనము లేఖనము యొక్క వైశాల్యమునకు కట్టుబడియుండాలి, మరియు ఈ ఆజ్ఞలను సమర్పణతోను, నిర్ధారణతోను పాటించుట ద్వారా మనము దాని యొక్క లోతులకు కట్టుబడియుండాలి.

ఒక వైపున, దేవుని ప్రజలు బైబిలు ఉపదేశము యొక్క వైశాల్యమును పాటించాలి. క్రీస్తు అనుచరులు మనకు నచ్చినదానికి విధేయత చూపి, నచ్చనిదానిని తిరస్కరించకూడదు. ఇప్పుడు, బైబిలు మన యొద్ద నుండి ఆశించు కొన్ని విషయములు మిగిలిన వాటి కంటే కఠినమైనవిగా ఉంటాయి అని మనము ఒప్పుకోవాలి, అయినను లేఖనములో దేవుడు ఆజ్ఞాపించినవాటన్నిటికి సమర్పణ కలిగియుండుటకు మనము పిలువబడితిమి. ఉదాహరణకు నిర్గమ. 15:26ను వినండి, అక్కడ దేవుడు ఇశ్రాయేలుతో ఈ మాటలను పలికాడు:

> మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను (నిర్గమ. 15:26).

ఇశ్రాయేలు ప్రజలు దేవుని ఆజ్ఞలను వ్రాయబడిన రూపములో స్వీకరించుచుండగా, దేవుడు తన ఆజ్ఞలన్నిటిని అనుసరించుటను న్యాయమైన పనిని చేయుటతో పోల్చాడు. సారములో, మనము లేఖనములన్నిటికి విధేయత చూపినప్పుడు న్యాయమైన పనిని చేస్తాము.

లేఖనమునకు సమర్పణ కలిగియుండుటకు మనము కలిగియున్న బాధ్యత యొక్క వైశాల్యము 1 రాజులు 11:38లో చాలా స్పష్టముగా కనిపిస్తుంది, అక్కడ యెరొబాముతో దేవుడు ఈ మాటలను పలికాడు:

> నేను నీకు ఆజ్ఞాపించినదంతయు నీవు విని, నా మార్గముల ననుసరించి నడచుచు, నా దృష్టికి అనుకూలమైనదానిని జరిగించుచు ... నా కట్టడలను నా ఆజ్ఞలను గైకొనినయెడల ... నేను నీకు తోడుగా ఉం[దును] (1 రాజులు 11:38).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ పాఠ్యక్రమము యొక్క మొదటి పాఠములో, నైతికమైన మంచితనమును దేవుడు ఆశీర్వదించినది అని నిర్వచించిన విషయము మీకు జ్ఞాపకముండవచ్చు. ఇక్కడ, యెరొబాము న్యాయమైన పనిని చేసిన యెడల అతనిని ఆశీర్వదిస్తానని దేవుడు వాగ్దానము చేశాడు, మరియు ఆయన ఆజ్ఞాపించినదంతయు "న్యాయమైనది" అని దేవుడు స్పష్టముగా నిర్వచించాడు. దేవుని ధర్మశాస్త్రములో కొన్ని భాగములను పాటించి మిగిలిన భాగములను తిరస్కరించుట మంచితనము కాదు.

ఎలాంటి నిషేదము లేకుండా ఆయన వాక్యమంతటి యొక్క అధికారమును పాటించుటకు దేవుడు తన ప్రజలను పిలచుచున్నాడు అను వాస్తవము బైబిలు దినములలో దేవుని ప్రజలను సవాలు చేసిన విధముగానే నేడు మనలను సవాలు చేయాలి. విచారకరముగా, ఆయన నైతిక ఆజ్ఞలలో కొన్నింటిని మాత్రమే అనుసరించుటను దేవుడు పెద్దగా పట్టించుకోడు అని ఊహిస్తూ కొన్నిసార్లు విశ్వాసులు ఈ సవాలుకు స్పందిస్తారు. వారికి కఠినముగా లేక అసౌకర్యముగా అనిపించు ఆజ్ఞలను విసర్జించుటకు దేవుడు వారికి స్వాతంత్ర్యమును ఇచ్చాడు అని వారు తప్పుగా ఆలోచిస్తారు.

లేఖనములోని నైతిక బోధలలోని కొన్నింటిని తిరస్కరించుటను సమర్థించుకొనుటకు మనము ప్రయత్నించినను, మనమంతా తెలియకుండానే ఎంపికలు చేసుకొను ఉచ్చులో పడిపోతాము అని గ్రహించాలి. ఈ కారణం చేత, ఇంతకు ముందు మనము నిర్లక్ష్యము చేసిన లేక మరచిపోయిన ఆజ్ఞలను జ్ఞాపకము చేసుకొనుటకు మనము తరచుగా లేఖనములోనికి తిరిగివెళ్లాలి.

రెండవదిగా, దేవుని వాక్యము దాని బోధన యొక్క సంపూర్ణ వైశాల్యతలో మాత్రమే మన మీద అధికారము కలిగిలేదుగాని, అది మన నుండి ఆశించు విధేయత యొక్క లోతులో కూడా అధికారమును కలిగియున్నది. ఉదాహరణకు, పాత మరియు క్రొత్త నిబంధనలు రెంటిలో, లేఖనమునకు విధేయతను బైబిలు దేవుని యెడల ప్రేమతో ముడిపెడుతుంది. దేవుని ప్రేమ లేకుండా, నైతిక మంచితనము అయిష్టముతో కూడిన విధేయత లేక స్వయంగా మంచితనము పట్ల ప్రేమ ద్వారా సాధించబడలేదు. బదులుగా, ఆయనకు యిష్టానుసారమైన సేవకులుగా ఉండుటకు ప్రేమతోను, అధికారముతోను దేవుడు మనలను పిలచాడు అను వాస్తవము మీద ఈ బాధ్యత ఆధారపడియున్నది. ద్వితీ. 7:9, 11లో మోషే ఈ ఆలోచనను వ్యక్తపరచిన విధానమును వినండి:

> కాబట్టి నీ దేవుడైన యెహోవా తానే దేవుడనియు, తన్ను ప్రేమించి తన ఆజ్ఞల ననుసరించి నడుచుకొనువారికి తన నిబంధనను స్థిరపరచువాడును వేయితరములవరకు కృపచూపువాడును నమ్మతగిన దేవుడు … కాబట్టి నేడు నేను నీకాజ్ఞాపించు ధర్మము, అనగా విధులను కట్టడలను మీరనుసరించి నడుచు కొనవలెను (ద్వితీ. 7:9, 11).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు స్వయంగా ఆయనతో ప్రేమపూర్వకమైన అనుబంధములోనికి మనలను పిలచాడు కాబట్టి, మనము లేఖనము ద్వారా మనకు ఇవ్వబడిన ఆయన ఆజ్ఞలను పాటించ బద్ధులమైయున్నాము.

యేసు స్వయంగా కూడా క్రొత్త నిబంధనలో ఇదే ఆలోచనను పునరావృతం చేశాడు. యోహాను 14:15, 21లో యేసు శిష్యులతో ఇలా సెలవిచ్చాడు:

> మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు...నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించువాడు నా తండ్రివలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందు[ను] (యోహాను 14:15, 21).

మరియు ఈ ఉదాహరణ ద్వారా, ఇట్టి ప్రేమతో కూడిన విధేయతను మనము తండ్రి పట్ల కూడా చూపాలని ఆయన కనుపరచాడు. యోహాను 14వ అధ్యాయము 31వ వచనములో యేసు సెలవిచ్చినట్లు:

> అయినను నేను తండ్రిని ప్రేమించుచున్నానని లోకము తెలిసికొనునట్లు తండ్రి నాకు ఆజ్ఞాపించినది నెరవేర్చుటకు నేనీలాగు చేయుచున్నాను (యోహాను 14:31).

దేవుడు మన మీద మోపు నైతిక అవసరతలు మన పట్ల ఆయన కలిగియున్న ప్రేమ మీద ఆధారపడియున్నవి అని మరియు ఆయన కొరకు మనము కలిగియున్న ప్రేమలో నెరవేర్చబడతాయని లేఖనము మరలా మరలా సూచిస్తుంది.

కాబట్టి బైబిలు ప్రకారం, మనము సరియైన హేతువును కలిగియుండు వరకు సరియైన పనిని చేయలేము అని మనము చూడవచ్చు. లేక మరొక మాటలో, మనము లేఖనములను హృదయపూర్వకముగా హత్తుకొనునప్పుడు మాత్రమే మనము దేవుని వాక్యము యొక్క అధికారమునకు సరియైన సమర్పణ కలిగియుండగలము.

ఇప్పటి వరకు లేఖనము యొక్క శక్తి మరియు అధికారమును — అనగా దాని యొక్క దైవిక కర్తృత్వము వలన ప్రధానముగా లేఖనము కలిగియున్న లక్షణములను — చూశాము కాబట్టి, ఇప్పుడు మన రెండవ అంశము వైపుకు మన దృష్టిని తిప్పవలసియున్నది: దాని యొక్క మానవ శ్రోతలతో దగ్గర సంబంధముకలిగియున్న లేఖనము యొక్క లక్షణములు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# మానవ శ్రోతలు

దేవుడు లేఖనము యొక్క రచయితలను ప్రేరేపించినప్పుడు మరియు ఆమోదించినప్పుడు, ఆయన తన మనస్సులో ఒక విశేషమైన లక్ష్యమును కలిగియుండినాడు. విశేషముగా, తన ప్రజలు ఉత్తమైన రీతిలో ఆయనకు అనుగుణంగా ఉండుటకుగాను ఆయన చిత్తము మరియు ఆయన గుణమును గూర్చి ఆయన తన ప్రజలకు స్పష్టమైన ప్రత్యక్షతను ఇవ్వగోరాడు. కాబట్టి, మన పాఠములో ఈ సమయమందు, లేఖనమును దేవుడు తన ప్రజల కొరకు ప్రేరేపించాడు అను వాస్తవము ద్వారా ప్రధానముగా లేఖనము కలిగియున్న లక్షణముల మీదికి మన దృష్టిని తిప్పుదాము. మన సంభాషణలోని ఈ కోణము లేఖనము యొక్క మూడు లక్షణములను చర్చిస్తుంది: దాని స్పష్టత, దాని అవసరత, మరియు దాని సమృద్ధి. ముందుగా లేఖనము యొక్క స్పష్టతను చూద్దాము.

## లేఖనము యొక్క స్పష్టత

లేఖనము "స్పష్టము"గా ఉన్నది అని మనము చెప్పినప్పుడు, బైబిలులో ఉన్న సమస్తము అర్థము చేసుకొనుటకు సులువైనది లేక బైబిలులో ఉన్న ప్రతి విషయము స్పష్టముగాను సూటిగాను తెలుపబడినది అని మన అభిప్రాయము కాదు. బదులుగా, బైబిలు అస్పష్టమైనది కాదు అని మన అభిప్రాయమైయున్నది; దానిలో మర్మాత్మకమైన మార్గముల ద్వారా, లేక విశేషమైన ఆత్మీయ వరముల ద్వారా, లేక సంఘములో విశేషమైన స్థానములను కలిగియున్నవారి ద్వారా మాత్రమే కనుగొనబడు నిగూఢమైన అర్థములు లేవు.

బైబిలు యొక్క స్పష్టత, లేక కొన్నిసార్లు దాని యొక్క "వైశిద్యము" అని పిలువబడు అంశమును మనము చూచుచుండగా, రెండు విషయములను చూచుట సహాయకరముగా ఉంటుంది: బైబిలు స్పష్టత యొక్క స్వభావము, మరియు బైబిలు స్పష్టతకు కొన్ని అంతర్భావములు. ముందుగా లేఖనములో మనకు కనబడు స్పష్టత యొక్క స్వభావమును మనము చూద్దాము.

### స్వభావం

లేఖన స్పష్టత యొక్క స్వభావమునకు ది వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్ మంచి పరిచయ సారాంశమును ఇస్తుంది. 1వ అధ్యాయము, 7వ భాగము ఈ విధంగా తెలియజేస్తుంది:

> లేఖనములలోని అన్ని విషయములు కూడా ఒకే విధముగా సరళమైనవి కావు, అలాగే స్పష్టమైనవి కూడా కావు; అయితే రక్షణ కొరకు తెలుసుకొనవలసిన, నమ్మవలసిన, మరియు గమనించవలసిన విషయములు మాత్రం, లేఖనము యొక్క ఏదో ఒక భాగములో చాలా స్పష్టముగా తెలియజేయబడినవి మరియు విప్పబడినవి

> కాబట్టి, విద్యావంతులు మాత్రమే గాక, విద్యలేనివారు కూడా, కొన్ని సామాన్యమైన మార్గములలో వాటిని గూర్చి గొప్ప అవగాహనను పొందగలరు.

లేఖనము యొక్క స్పష్టతను గూర్చి రెండు అంశములను *కన్ఫెషన్* ఇక్కడ తెలియజేస్తుంది. మొదటిగా, అది "లేఖనములోని అన్ని విషయములను" గూర్చి మాట్లాడుతుంది, మరియు రెండవదిగా, "రక్షణ కొరకు తెలుసుకొనవలసిన, నమ్మవలసిన, మరియు గమనించవలసిన విషయములను" గూర్చి, అనగా, సువార్తను గూర్చి మాట్లాడుతుంది. సువార్త యొక్క స్పష్టతతో ఆరంభించి ఈ రెండు ఆలోచనలను దగ్గరగా పరిశీలిద్దాము.

సులువైన మాటలలో, లేఖనము సువార్తను గూర్చి ఎంత స్పష్టముగా మాట్లాడుతుంది అంటే, మానసికముగా సరియైన స్థితిలో ఉన్న ప్రతి వ్యక్తి క్రీస్తు ద్వారా మారుమనస్సు మరియు విశ్వాసము కలుగుతాయని గుర్తించగలుగుతాడు. అంటే ప్రతి ఒక్కరు సువార్తను అర్థము చేసుకుంటారు అని కాదు. బైబిలు స్పష్టతను సదుపయోగము చేసుకొనుటకు మనము "సామాన్యమైన మార్గములను ఉపయోగించాలని" *కన్ఫెషన్* తెలియజేస్తుంది. అనగా, మనము బాధ్యతరహితముగాను, మరియు లేఖనము మనకు బోధించు విషయములను వక్రపరచు ఉద్దేశముతో గాక బాధ్యతాయుతముగా మరియు వివేకముతో చదవాలి. వాస్తవానికి, మన బైబిలు అధ్యయనమును అనేక కారణములు సంక్లిష్టము చేస్తాయి, దానిలో ఒక ప్రధానమైన కారణము పాపము. బైబిలును బాధ్యతాయుతముగా చదువుటలో మనము విఫలమైతే, లేక మన పాపమునకు అనుగుణంగా దానిని వక్రీకరిస్తే, మనము సువార్తను కనుగొనలేము. అయితే ఇది కూడా మన వైఫల్యమే అవుతుంది; ఇది లేఖనములో స్పష్టత లేమి వలన కలుగదు.

ఒక వ్యక్తి లేఖనములోని ఏ భాగమునైనా చదివి రక్షణ మార్గమును కనుగొనగలడు అని *కన్ఫెషన్* తెలియజేయదు అను విషయమును కూడా గమనించండి. బదులుగా, "లేఖనము యొక్క ఏదో ఒక భాగములో" సువార్త స్పష్టము చేయబడింది అని అది చెబుతుంది. అనగా, సంపూర్ణ లేఖనము స్పష్టమైన సువార్త సందేశమును అందిస్తుంది. బైబిలు అంతటిని చదవని వ్యక్తి తాను సులువుగా అర్థము చేసుకొను విధముగా సువార్తను అందించు లేఖన భాగములను ఏనాడు చూడలేడు. ఏది ఏమైనా, మొత్తము మీదికి, సామర్థ్యము గల ఏ వ్యక్తి అయినా సూటిగా లేఖనములో నుండి నేర్చుకోగల రక్షణ మార్గమును స్పష్టముగా అందిస్తుంది.

క్రీస్తునందు రక్షణను గూర్చిన సువార్త విషయములో లేఖనములు విశేషముగా స్పష్టతను కలిగియున్నప్పటికీ, *కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* లేఖనమంతటిని గూర్చి కూడా అనేక గమనికలను చేస్తుంది. మౌలిక క్రైస్తవ సువార్తగాక ఇతర విషయములు "ఒకే విధముగా సరళమైనవి కావు, అలాగే స్పష్టమైనవి కూడా కావు" అని అది చెబుతుంది. మరొక మాటలో, కొన్ని బోధనల విషయములో లేఖనము సూటిగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉండకపోవచ్చు. వాస్తవానికి, బైబిలులోని అనేక విషయములలో రక్షణ మార్గ ప్రత్యక్షత అంత స్పష్టముగా బోధింపబడలేదు.

అయినను, ఆయన లేఖనములో బయలుపరచిన విషయములను మనము అర్థము చేసుకొని, వాటిని మన జీవితములకు అనువర్తించుకొను విధముగా దేవుడు మనకు లేఖనమును ఇచ్చాడు. ద్వితీ. 29:29లో మోషే ఇశ్రాయేలీయులకు సెలవిచ్చినట్లు:

> రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలుపరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియునగు[ను] (ద్వితీ. 29:29).

ఈ వాక్యభాగములో క్రైస్తవ నీతిశాస్త్రములో లేఖనము యొక్క ఉపయోగమును మనము అన్వేషించుచుండగా జ్ఞాపకముంచుకోవలసిన ఒక విషయమును మోషే స్పష్టము చేశాడు. అతడు రహస్య విషయములు మరియు బయలుపరచబడిన విషయముల మధ్య వ్యత్యాసమును చూపాడు. దేవుడు కొన్ని రహస్యములను మనకు దూరముగా ఉంచుతాడు. ఆయనకు తెలిసిన ప్రతి విషయమును ఆయన మనకు చెప్పడు, లేక మనము తెలుసుకొనగోరుచున్న విషయములన్నిటిని ఆయన మనకు తెలియజేయడు. కొన్ని విషయములను — నీతిశాస్త్ర విషయములతో సహా — దేవుడు తనతోనే ఉంచుకుంటాడు. అయినను, లేఖనములో దేవుడు మనకు సెలవిచ్చిన విషయములు రహస్యములు కావు. లేఖనములు "బయలుపరచబడిన" విషయముల కోవకు చెందినవి. మోషే సెలవిచ్చినట్లు, వాటిని మనము "అనుసరించుటకు" మరియు విధేయత చూపుటకు అవి మనకు చూపబడినవి.

## అంతర్భావములు

ఎంతో కొంత వరకు, నీతిశాస్త్రములో మనకు మార్గదర్శనము చేయుటకు తన చిత్తమును దేవుడు కావలసినంత స్పష్టతతో బయలుపరచాడు. "సామాన్య మార్గములను సరిగా ఉపయోగించుట" ద్వారా — అనగా అధ్యయనము మరియు పఠనము ద్వారా — మన జీవితములోని ప్రతి విభాగమును గూర్చి దేవుని చిత్తమును తెలుసుకొనుటకు ఆయన మనకు బైబిలును ఇచ్చాడు. 2 తిమోతి 3:16లో పౌలు తిమోతికి ఉపదేశించినట్లు:

> … దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లేఖనమును మనము వివేచనతో చదువుటకు పూనుకొనినప్పుడు లేఖనమంతా స్పష్టముగా ఉపయోగకరమైనదిగా ఉంటుంది.

ఈ కారణము చేత, నైతిక విషయములలో దాని యొక్క బోధలను వివేచించుటకు బైబిలును అన్వేషించుటకు మనలో ప్రతి ఒక్కరము సిద్ధముగా ఉండాలి. ఇప్పుడు, మరొక సారి, అన్ని విధములుగా లేఖనమును సులువుగా అర్థము చేసుకోవచ్చు అని మనము చెప్పుటలేదు. వాస్తవానికి, లేఖనములోని కొన్ని భాగములు ఇతర భాగముల కంటే తక్కువ స్పష్టత కలిగినవైయున్నవి. అంతేగాక, లేఖనములోని మాటలను అర్థము చేసుకొనుటకు కొందరు ఇతరుల కంటే ఎక్కువ సామర్థ్యమును కలిగియుంటారు. 2 పేతురు 3:16లో పేతురు ఇలా వ్రాస్తున్నాడు:

> అయితే [పౌలు రచనలలో] కొన్నిసంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు (2 పేతురు 3:16).

బైబిలును అర్థము చేసుకొనుటకు అందరికీ ఒకే విధమైన సామర్థ్యము ఉండదు. మరియు దానిని అధ్యయనము చేయుటకు అందరు ఒకే విధమైన కృషిని చేయరు. ఏది ఏమైనా, మనలను మనము తగిన రీతిలో అనువర్తించుకుంటే, ఆయన నైతిక ప్రామాణికతకు మనలను మనము ఆనుగుణ్యం చేసుకొను విధముగా మనమంతా దేవుని చిత్తమును తెలుసుకోగలము.

ఇప్పటి వరకు మనము లేఖనము యొక్క స్పష్టతను విశదీకరించాము కాబట్టి, అది మానవ శ్రోతలకు వ్రాయబడినందున లేఖనము కలిగియున్న రెండవ లక్షణమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## లేఖనము యొక్క అధికారము

లేఖనము యొక్క అవసరతను గూర్చి మనము మాట్లాడునప్పుడు, ప్రజలకు బైబిలు అవసరమైయున్నది అని, ముఖ్యముగా నైతిక నిర్ణయాలను తీసుకొనుటకు అవసరమైయున్నది అని మనము ఆలోచన చేస్తాము. లేఖనము కొరకు మనము కలిగియున్న అవసరతను మనము విశదీకరించుచుండగా, మనము మూడు విషయములను చూద్దాము: రక్షణ కొరకు లేఖనము యొక్క అవసరత, నమ్మకముగా జీవించుట కొరకు లేఖనము యొక్క అవసరత, మరియు మన లేఖన అవసరత యొక్క అంతర్భావములు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

### రక్షణ

మొదటిగా, రక్షణ మార్గమును కనుగొనుటకు ప్రజలకు లేఖనము అవసరమైయున్నది. మునుపటి పాఠములో మనము చూసినట్లు, సాధారణ, విశేష మరియు అస్తిత్వ ప్రత్యక్షతలు బహుగా అతివ్యాప్తి చెందియుంటాయి. అయితే సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షత దేవుని ప్రామాణికతను పాటించుటలో విఫలమైన మానవులను ఖండించుటకు కావలసిన సమాచారమును మాత్రమే అందిస్తాయి. రక్షణను సంపాదించుటకు కావలసిన సమాచారమును కేవలం లేఖనము మాత్రమే అందించగలదు. రోమా. 10:13-17లో పౌలు ఈ విషయమును గూర్చి మాట్లాడిన విధానమును వినండి:

> ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వాడెవడో
> వాడు రక్షింపబడును. వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయుదురు?
> విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడులేకుండ వారెట్లు విందురు? …
> కాగా వినుటవలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తునుగూర్చిన మాటవలన
> కలుగును (రోమా. 10:13-17).

ఇక్కడ పౌలు యొక్క సందేశము చాలా స్పష్టముగా ఉన్నది: దేవుడు ప్రజలకు విశ్వాసమును అందించుటకు సువార్త సందేశము సాధారణ మార్గము అయ్యున్నది. మరియు క్రీస్తును గూర్చిన మాట లేకుండా, ప్రజలు సువార్త సందేశమును పొందలేరు. కాబట్టి అత్యంత ప్రత్యేకమైన పరిస్థితులలో మినహా ఇది రక్షణలో క్రీస్తును గూర్చిన మాటను అత్యవసరతగా చేస్తుంది. వేదాంతవేత్తలు గుర్తించు కొన్ని అత్యంత ప్రత్యేకమైన పరిస్థితులు పసిబిడ్డలు లేక మానసికముగా బలహీనులకు సంబంధించినది.

అయితే ఈ క్రీస్తును గూర్చిన మాట ఏమిటి? రోమా పత్రిక 10వ అధ్యాయములో, పౌలు ప్రధానముగా సువార్త ప్రకటనను గూర్చి మాట్లాడాడు. అయితే సువార్త సందేశమునకు మూలముగా లేఖనములు కూడా అతని దృష్టిలో ఉండినవి. ఉదాహరణకు "ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వాడెవడో వాడు రక్షింపబడును" అను మాటలు ద్వితీ. 30వ అధ్యాయములోని మాటలైయున్నవి. పౌలు లేఖనమును ఈ విధంగా ఉపయోగించుట లేఖనములన్నిటిలో కనిపించు ఒక పద్ధతిని అనుసరిస్తుంది. విశేషముగా, బైబిలులో సువార్త ప్రకటన వ్రాయబడిన లేఖన వాక్యముతో దగ్గర సంబంధము కలిగియున్నది. ఉదాహరణకు, పాత నిబంధనలో, దేవుని వాక్యమును ప్రజలకు సూటిగా బోధించిన ప్రవక్తలకు దేవుడు తన సందేశమును సూటిగా ఇచ్చాడు. అయితే ప్రకటించబడినప్పుడు లేని ప్రజలు కూడా దానిని నేర్చుకొనుటకుగాను ప్రవచన మాటలు వ్రాయబడునట్లు కూడా దేవుడు చూశాడు. ఈ పాత నిబంధన పద్ధతిని అనుసరించి, అపొస్తలులు సువార్త సందేశమును మొదట యేసు నుండి సూటిగా నేర్చుకున్నారు మరియు తరువాత ప్రసంగము ద్వారా మాత్రమేగాక, తమ క్రొత్త నిబంధన రచనల ద్వారా కూడా వాటిని ఇతరులకు అందించారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ ప్రక్రియ యొక్క ఆచరణాత్మక కార్య విధానము ఏమిటంటే, మానవులు చాలా వరకు సువార్త జ్ఞానమును పొందుతారు, మరియు బైబిలును స్వయంగా చదువుట ద్వారా లేక బైబిలు ఆధారిత ప్రసంగము ద్వారా లేఖనముల ఆధారముగా విశ్వాసములోనికి మరియు రక్షణలోనికి నడిపించబడతారు. అవును, వ్రాయబడిన లేఖన వాక్యము మరియు లేఖనము మీద ఆధారపడియున్న ప్రసంగము మధ్య ఒక ప్రాముఖ్యమైన వ్యత్యాసము ఉన్నది. లేఖనము దేవుని ద్వారా ప్రేరేపించబడినది, పొరపాటులేనిది, మరియు ప్రతి సందర్భములోను సంపూర్ణ అధికారమును కలిగియున్నది. అయితే ప్రసంగము అలా కాదు. ప్రసంగము లేఖనమునకు నమ్మకముగా ఉన్నంత వరకు, అది సత్యమైనది, అధికారికమైనది, మరియు బలమైనది. అయితే మనము పతనమైన మానవులము కాబట్టి, ప్రసంగము ఏనాడూ లేఖనమునకు సంపూర్ణముగా నమ్మకముగా ఉండదు. ప్రసంగమునకు భిన్నముగా, లేఖనము స్థిరమైనది మరియు మారనిది; అది సంపూర్ణముగా ఆధారయోగ్యమైనది మరియు నమ్మదగినది. ప్రసంగము, సంఘ సంప్రదాయము, వేదాంత హెచ్చరిక, మరియు అనేక ఇతర సమాచార మూలములు సహాయకరమైనవి. అయితే వీటన్నిటిలో సత్యము మరియు తప్పిదముల మిశ్రమము ఉంటుంది. కేవలం లేఖనము మాత్రమే సంపూర్ణముగా, నిస్సందేహముగా, పొరపడలేని విధముగా ఆధారయోగ్యమైనది. కాబట్టి, సువార్త నివేదికగా మరియు సువార్త ప్రకటనకు ఆధారముగా మరియు అర్హతగా లేఖనము అవసరమైయున్నది.

## నమ్మకమైన జీవనము

రెండవదిగా, నైతిక జీవనము కొరకు కూడా లేఖనము అవసరమైయున్నది. మునుపటి పాఠములో మనము సాధారణ, విశేష, మరియు అస్తిత్వ ప్రత్యక్షత అన్ని సత్యమైనవి మరియు అధికారికమైనవి అని మనము నిర్ధారించిన విషయము మీకు జ్ఞాపకముండే ఉంటుంది. అలాంటప్పుడు లేఖనమును మనము అవసరమైన ప్రత్యక్షత కొరకు విశేషమైనదిగా ఎందుకు పరిగణిస్తాము? దీనికి జవాబు ఏమిటంటే సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షత పొరపాటులేనిది మరియు అధికారికమైనది అయినప్పటికీ, అవి వ్యాఖ్యానించుటకు లేఖనము కంటే కఠినమైనవి. పాపము ప్రకృతిని మరియు మానవాళిని భ్రష్టము చేసింది, కాబట్టి మనము దేవుడు ఉద్దేశించిన విధముగా శుద్ధమైన ప్రతిబింబమును ఇప్పుడు చూడలేము. ఫలితంగా, సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షతను వ్యాఖ్యానించుట చాలాసార్లు ఎంతో కష్టమవుతుంది. కొన్నిసార్లు మనము చూచునది సృష్టిలో దేవుని ఉద్దేశమునకు ఫలితమా, లేక సృష్టిని పాపము భ్రష్టము చేయుటకు ఫలితమా కనుగొనుట అసాధ్యమవుతుంది.

మరియు దీనికి తోడు, సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షత కంటే లేఖనము మరింత స్పష్టముగా మాట్లాడుతుంది, మరియు లేఖనము మీద ఆధారపడియున్న మన నైతిక నిర్ధారణలను చేయుట ఇతర ప్రత్యక్షత రకముల మీద ఆధారపడినవాటి కంటే మరింత భద్రముగాను మరియు మరింత ఆధారయోగ్యమైనదిగాను చేస్తుంది. ఇందుమూలముగానే *వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* 1వ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అధ్యాయము, 10వ భాగము ఇతర సమాచార నిధుల కంటే లేఖనము ప్రధానమైనది అని ఈ విధంగా ఉద్ఘాటిస్తుంది:

> మతము యొక్క వివాదములన్ని నిర్ధారించబడగల, మరియు సభల యొక్క శాశనములన్ని, పురాతన రచయితల యొక్క అభిప్రాయములు, పురుషుల సిద్ధాంతములు, మరియు రహస్య ఆత్మలు పరీక్షించబడగల, మరియు మనము ఆధారపడగల తీర్పుల నిచ్చి ఉన్నతమైన న్యాయాధిపతి లేఖనములో మాట్లాడుతున్న పరిశుద్ధాత్మ తప్ప మరి ఎవరును లేరు.

ఈ ఇతర మూలములు అన్ని విలువైనవే, కాని వీటన్నిటి కంటే బైబిలు అత్యంత విలువైనది, ఎందుకంటే లేఖనముల ద్వారానే పరిశుద్ధాత్ముడు అత్యంత స్పష్టముగా మాట్లాడతాడు అని కన్ఫెషన్ తెలియజేస్తుంది.

## అంతర్భావములు

అలాంటప్పుడు, లేఖనము యొక్క అవసరతకు కొన్ని నైతిక అంతర్భావములు ఏవి? లేఖనము యొక్క బోధను చూడకుండా మనము నైతికమైనవారము కాలేము అనే ఒక చాలా ప్రాముఖ్యమైన భావన ఉన్నది. మరియు ఈ పాఠములో ఇంతకు ముందు మనము చూసినట్లు, లేఖనములోని మౌలిక విషయములను నేర్చుకొనుట మరియు నమ్ముట రక్షణ కొరకు అవసరమైయున్నది. మనము బైబిలును సూటిగా అధ్యయనం చేసినా లేక దాని కేంద్ర విషయములను ఇతరుల నుండి నేర్చుకున్నా, క్రీస్తునందు ఉన్నవారు మాత్రమే నిజమైన నైతికతకు సమర్థులైయున్నారు. క్లుప్తంగా, లేఖనము లేకుండా, రక్షణ సాధ్యము కాదు, కాబట్టి నైతికత అసాధ్యమవుతుంది. తాము లేఖనము యొక్క బోధను నిర్లక్ష్యము చేసి కూడా నైతికముగా ఉండగలము అని ఆలోచన చేయు ప్రజలు బహుగా పొరపడుతున్నారు. ఈ భావనలో, నైతికముగా ప్రవర్తించునట్లు మనము కలిగియున్న సామర్థ్యమునకు లేఖనము అవసరమైయున్నది.

దేవుని వాక్యము కొరకు ఈ మౌలికమైన అవసరతతో పాటుగా, మానవ నైతికత కొరకు కూడా లేఖనము అవసరమైయున్నది, ఎందుకంటే దానిలో సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షతలో లేని సమాచారము ఉన్నది. క్రైస్తవులు నైతిక నిర్ణయములను తీసుకొనునప్పుడు తమ జీవన అనుభవముల మీద, ఇతరుల అభిప్రాయముల మీద, మరియు తమ సొంత నైతిక సహజజ్ఞానము మీద ఆధారపడుట అసాధారణమైన విషయము ఏమి కాదు. మరియు ఇంతకు ముందు మనము చూసినట్లు, సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షతలోని ఇవి మరియు ఇతర లక్షణములను పరిగణించుట ప్రాముఖ్యమైయున్నది. అయితే అనేక పరిస్థితులలో, సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షత మనకు సరియైన కార్యనిర్వహణను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చూపుటకు స్పష్టమైన నడిపింపును అనుగ్రహింపవు, అయితే ఏది సరియైనదో మనకు బోధించుటకు లేఖనము దేవుని చిత్తమును తగిన విధముగా బయలుపరుస్తుంది.

ఉదాహరణకు, అన్యులు క్రైస్తవ్యమును స్వీకరించుట ఆరంభించినప్పుడు ఆదిమ సంఘములో ఒక వివాదము తలెత్తింది అని అపొస్తలుల కార్యములు 15 నివేదిస్తుంది. ఆ రోజులలో యూదుల వలె మోషే ధర్మశాస్త్రమును పాటించునట్లు అన్యులకు కూడా ఉపదేశించాలని సంఘములో కొందరు నమ్మారు. అనగా, అన్యులు సున్నతిపొందాలని, దేవాలయములో తగిన బలులను అర్పించాలని, మరియు ఆ దినములలో యూదుల వలె ధర్మశాస్త్రమును తమ జీవితములకు అనువర్తించుకోవాలని వారు కోరారు. మరొక వైపున, అన్యులు మొదటి-శతాబ్దపు యూదుల వలె జీవించాలని దేవుడు కోరలేదు అని పౌలు మరియు బర్నబా వంటివారు వాదించారు.

ఈ వివాదము ఎంత సమస్యాత్మకముగా మారింది అంటే, దీనిని చర్చించుటకు మరియు పరిశోధించుటకు అపొస్తలులు మరియు పెద్దలు సమావేశమయ్యారు. కొందరి ప్రజల యొక్క అభిప్రాయములు సున్నతిలేని అన్యుల మధ్య పరిశుద్ధాత్మ కార్యము అను వాస్తవమునకు ఆటంకముగా మారాయి. మరియు సంతృప్తికరమైన పరిష్కారమును కనుగొనుటకు ఈ సమాచార మూలములు సరిపోలేదు. అయితే ఈ సమస్యను గూర్చి మాట్లాడు లేఖన భాగమును ఒకసారి యాకోబు ఉపయోగించిన తరువాత, సంఘము అతనికి మద్దతు పలికింది. ఈ నైతిక ప్రశ్నకు సమాధానమిచ్చుటకు సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షత సరిపోలేదు కాబట్టి లేఖనము అవసరమైయ్యింది.

ఈ వివాదమును పరిష్కరించుటకు, యేసు సోదరుడు ఆమోసు 9:11-12ని ఉపయోగించాడు. అపొ. 15:16-17లో యాకోబు ఆమోసు మాటలను ఈ విధంగా ఉల్లేఖించాడు:

> ఆ తరువాత నేను తిరిగి వచ్చెదను; మనుష్యులలో కడమవారును నా నామము ఎవరికి పెట్టబడెనో ఆ సమస్తమైన అన్యజనులును ప్రభువును వెదకునట్లు పడిపోయిన దావీదు గుడారమును తిరిగి కట్టెదను. దాని పాడైనవాటిని తిరిగి కట్టి దానిని నిలువబెట్టెద[ను] (అపొ. 15:16-17).

ఈ వాక్యభాగములో నుండి, దేవుడు తన రాజ్యమును పునరుద్ధరించినప్పుడు అనేకమంది అన్యులను కూడా దానిలో చేర్చుతాడు అని యాకోబు అర్థము చేసుకున్నాడు. అన్నిటి కంటే ప్రాముఖ్యముగా, ఈ నూతన విశ్వాసులు ప్రభువునొద్దకు పిలువబడిన తరువాత కూడా అన్యజనులుగానే ఉంటారు. పాత నిబంధనలో, మారుమనస్సు పొందిన అన్యులు యూదులైయ్యేవారు మరియు సాంప్రదాయిక యూదుల ఆచారములను పాటించేవారు. అయితే దేవుడు క్రీస్తునందు తన రాజ్యమును పునరుద్ధరించినప్పుడు, యూదుల సంప్రదాయములను పాటించవలసిన అవసరత లేకుండా అన్యులు దానిలో చేర్చబడతారు.

లేఖనము యొక్క స్పష్టత మరియు అవసరతను గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, లేఖనము యొక్క సమృద్ధిని విశదీకరించు పరిస్థితిలో మనము ఉన్నాము.

## లేఖనము యొక్క సమృద్ధి

అత్యంత మౌలికముగా, లేఖనము "సమృద్ధి"గలది అని చెప్పుట అనగా అది వ్రాయబడిన ఉద్దేశ్యములను నెరవేర్చు సామర్థ్యము కలది అని అర్థమైయున్నది. అయితే నిరాశ్చర్యముగా, లేఖనము యొక్క ఉద్దేశ్యము విషయములో క్రైస్తవులు సమ్మతించుట కష్టము కాబట్టి ఈ సులువైన ఆలోచన కఠినమైపోతుంది. కాబట్టి, లేఖనము యొక్క సమృద్ధి అను విషయమును మనము పరిశోధించుచుండగా, లేఖనము యొక్క సమృద్ధికి అనుబంధములో దాని యొక్క ఉద్దేశ్యమును చూస్తూ ఆరంభిద్దాము. తరువాత, సమృద్ధికి సంబంధించి కొన్ని సాధారణ అపార్థములను మనము చూద్దాము, మరియు చివరిగా కొన్ని అంశముల విషయములో లేఖనము నిశ్శబ్దముగా ఉన్నది అని ప్రఖ్యాతిగాంచిన కాని పొరపాటైన ఆలోచనను గూర్చి మాట్లాడదాము.

### ఉద్దేశ్యము

లేఖనము యొక్క సమృద్ధి మరియు ఉద్దేశ్యము మధ్య ఉన్న అనుబంధము విషయములో, మరొకసారి *వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఆఫ్ ఫెయిత్* ను చూచుట సహాయకరముగా ఉంటుంది, మరియు 1వ అధ్యాయము 6వ భాగములో అది చాలా మంచి సారాంశమును కలిగియున్నది. *కన్ఫెషన్* విషయమును ఈ విధంగా వ్యాఖ్యానిస్తుంది:

> ఆయన సొంత మహిమ, మానవ రక్షణ, విశ్వాసము మరియు జీవితమునకు సంబంధించిన విషయములన్నిటిని గూర్చి దేవుని ఆలోచన అంతా అయితే లేఖనములో సూటిగా తెలియజేయబడింది, లేక మంచి మరియు అవసరమైన పరిణామము ద్వారా లేఖనము నుండి వెలికితీయబడగలదు: దీనికి ఏ సమయములో కూడా, ఆత్మ యొక్క క్రొత్త ప్రత్యక్షతల ద్వారా, లేక మానవ సంప్రదాయముల ద్వారా దేనిని కూడా జోడించకూడదు.

లేఖనము యొక్క ఉద్దేశ్యము నానావిధములైనది అని *కన్ఫెషన్* సరిగానే నిర్ధారిస్తుంది. దేవుని మహిమపరచుటను, స్త్రీ పురుషులను రక్షణలోనికి నడిపించుటను, వారి విశ్వాసములోని విషయములను గూర్చి విశ్వాసులకు ఉపదేశించుటను మనకు బోధించుటకు, మరియు క్రైస్తవ జీవనములో మనలను

నడిపించుటకు బైబిలు వ్రాయబడింది అని అది తెలియజేస్తుంది. బైబిలు ఉద్దేశ్యమును గూర్చిన ఈ ఆలోచనలు స్వయంగా లేఖనములో నుండి వెలువడతాయి.

ఉదాహరణకు, దేవుని ఆజ్ఞలను పాటించుచు ఆయనను మహిమపరచుట కొరకు లేఖనము మనకు ఇవ్వబడినది అని బైబిలు అనేక చోట్ల బోధిస్తుంది. ద్వితీయోపదేశకాండములో ఉన్న నిబంధన శాపములలో దీనిని మనము చూడగలము. ద్వితీ. 28:58-59లో, దేవుని యొక్క వ్రాయబడిన ఆజ్ఞలకు విధేయులగుట మరియు దేవుని మహిమపరచుటకు మధ్య ఒక ప్రాముఖ్యమైన అనుబంధమును మోషే చూపాడు.

> నీవు జాగ్రత్తపడి యీ గ్రంథములో వ్రాయబడిన యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని అనుసరించి గైకొనుచు, నీ దేవుడైన యెహోవా అను ఆ మహిమగల భీకరమైన నామమునకు భయపడనియెడల యెహోవా నీకును నీ సంతతికిని ఆశ్చర్యమైన తెగుళ్లను కలుగజేయును. అవి దీర్ఘకాలముండు గొప్ప తెగుళ్లును చెడ్డ రోగములునై యుండును (ద్వితీ. 28:58-59).

దేవుని ఎలా మహిమపరచాలో మనకు బోధించుటకు బైబిలు రూపొందించబడినది, మరియు ఈ ఉద్దేశ్యమును నెరవేర్చుటకు అది సమృద్ధిగలది. ఆయనను మహిమపరచుటకు మనము తెలుసుకోవలసిన ప్రామాణికతలన్నిటిని లేఖనము కలిగియున్నది.

"మానవుని రక్షణ, విశ్వాసము మరియు జీవితము" విషయములో, లేఖనము అనుగ్రహించుటకు రూపొందించబడిన ఈ లాభములను పొందుకొనుటకు లేఖన అధ్యయనములో స్థిరముగా ఉండమని పౌలు తిమోతిని హెచ్చరించాడు. ఈ నేపథ్యములో, 2 తిమోతి 3:15-17లో లేఖనము యొక్క సమృద్ధిని గూర్చి పౌలు స్పష్టముగా బోధించాడు. 15వ వచనములో అతడు ఈ మాటలు వ్రాసాడు:

> క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖనము[లు]... (2 తిమోతి 3:14-15).

లేఖనము మనలను "రక్షణ జ్ఞానము" పొందుటకు సమర్థులుగా చేస్తుంది అని పౌలు సెలవిచ్చినప్పుడు, బైబిలు అధ్యయనం చేయుట ద్వారా, మనము రక్షింపబడవలసిన అవసరతను తెలుసుకొనుటకు కావలసిన విషయములను మనము నేర్చుకోవచ్చు అని అతని ఉద్దేశమైయున్నది. ఇది నిజమని పౌలు నమ్మాడు, ఎందుకంటే బైబిలు శక్తివంతమైనది అని మాత్రమేగాక, ఈ పాఠములో మనము ఇంతకు ముందు చూసినట్లు, ఈ విశేషమైన లాభములను అందించుటకు అది రూపొందించబడింది అని అతనికి తెలుసు. ఈ ఉద్దేశ్యమును సాధించుటకు బైబిలు సమర్థవంతమైనది కాబట్టి, రక్షణ పొందుటకు అది సరిపోతుంది అని మనము సరిగానే చెప్పవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇంచుమించు ఇదే విధముగా, “విశ్వాసము” కొరకు కూడా లేఖనము సమృద్ధి గలది. 2 తిమోతి 3:15లో పౌలు మాటలను మరొకసారి చూడండి. “క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖనము[లు]...” అని పౌలు చెబుతున్నాడు. రక్షింపబడు విశ్వాసములోని విషయములు మనము నీతిమంతులముగా తీర్చబడి దేవుని నుండి మన రక్షణను పొందుకొనుటకు మాధ్యమములుగా బైబిలులో బయలుపరచబడినవి.

చివరిగా, “జీవితము”లో మనలను నడిపించుటకు, అనగా క్రీస్తునందు మన రక్షింపబడు విశ్వాసము యొక్క కొనసాగు ఆచరణకు బైబిలు సమృద్ధిగలది లేక సరిపోతుంది. 2 తిమోతి 3:15-17లో పౌలు యొక్క సుపరిచిత కథనము దీనిని స్పష్టము చేస్తుంది:

> దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16-17).

మన రక్షణ కొరకు మనలను క్రీస్తునందు విశ్వాసములోనికి నడిపించుటకు ఉద్దేశించబడుటతో పాటుగా, “ప్రతి సత్కార్యము” కొరకు — అనగా కొన్ని సత్కార్యముల కొరకు కాదుగాని, ప్రతి విధమైన సత్కార్యము కొరకు — మనలను సిద్ధపరచుటకు కూడా లేఖనము ఉద్దేశించబడింది. “ప్రతి సత్కార్యము” కొరకు మనలను సిద్ధపరచుటకు అది ఉద్దేశించబడింది కాబట్టి, మరియు ఉద్దేశించబడిన ఆ కార్యమును నెరవేర్చుటకు అది శక్తిగలది కాబట్టి, ప్రతి సత్కార్యమును గూర్చి లేఖనము సమృద్ధిగా మాట్లాడుతుంది అని చెప్పుట సమంజసమే అవుతుంది. మనము బైబిలు అంతటిని సరిగా అర్థము చేసుకోగలిగితే, ప్రజలు మరియు పరిస్థితులను గూర్చి మనము తగిన అవగాహన కలిగియున్నంత వరకు ఏవిధమైన నైతిక విషయమును గూర్చి అయినా సరియైన నిర్ధారణలను చేయునంతగా మనము దేవుని ప్రామాణికతలను తెలుసుకోగలుగుతాము.

ఇప్పుడు, జీవితము కొరకు లేఖనము యొక్క సమృద్ధిని గూర్చి తెలుసుకొనుట ఒక తీవ్రమైన ప్రశ్నకు దారితీస్తుంది: బైబిలు అంత పెద్ద గ్రంథముతో సహా, ఏ పుస్తకమైనా, మనము ఊహించదగిన ప్రతి నైతిక సమస్యను గూర్చి మాట్లాడుతూ, ప్రతి సత్కార్యము కొరకు మనలను ఎలా సిద్ధపరచగలదు? సరే, వాస్తవానికి, బైబిలు ఊహించదగిన ప్రతి నైతిక సమస్యను గూర్చి సూటిగా మాట్లాడదు. లేఖనము జీవితములోని కొన్ని విషయములను గూర్చి మాత్రమే సూటిగా మాట్లాడుతుంది, అవి మన విశ్వాసము యొక్క మౌలిక విషయములు మరియు దేవునిపట్ల మరియు ఇతరుల పట్ల మనము కలిగియుండవలసిన కొన్ని మౌలిక బాధ్యతలు వంటివి. అయితే అలా చేయుట ద్వారా, బైబిలులో ప్రస్తావించబడిన విషయములను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మించి మనము అనువర్తించగలుగు నియమములను లేఖనము తెలియజేస్తుంది. ఇందుమూలముగానే కన్ఫెషన్ "లేఖనములో సూటిగా తెలియజేయబడిన" విషయములకు మరియు "మంచి మరియు అవసరమైన పరిణామము" ద్వారా లేఖనములో నుండి వెలికితీయవలసిన విషయములకు మధ్య వ్యత్యాసము చూపుతుంది. అయితే, అన్ని సందర్భములలో, దేవుని నైతిక ప్రామాణికతలను కనుగొనుటకు కావలసిన సమాచారమును లేఖనము మనకు అనుగ్రహిస్తుంది.

లేఖనము యొక్క సమృద్ధిని గూర్చి కన్ఫెషన్ ఇచ్చు వివరణలో మనము చూడవలసిన చివరి బిందువు, లేఖనము సంపూర్ణమైనది, కాబట్టి:

> దీనికి ఏ సమయములో కూడా, ఆత్మ యొక్క క్రొత్త ప్రత్యక్షతల ద్వారా, లేక మానవ సంప్రదాయముల ద్వారా దేనిని కూడా జోడించకూడదు.

క్రైస్తవులముగా మనకు కావలసిన ప్రమాణములన్నీ లేఖనములో ఉన్నాయి. పౌర మరియు సంఘ ప్రభుత్వములు వంటి మానవ పరంపరలు మరియు అధికార నిర్మాణములకు ప్రభువు కొరకు విధేయత చూపాలిగాని, వాటిని ఏనాడు కూడా నిస్సందేహమైన లేక అంతిమమైన ప్రామాణికతలుగా పరిగణించకూడదు. మానవ ప్రమాణములను పాటించాలి లేక పాటించకూడదు అను నిర్ణయము లేఖన ప్రమాణముల ద్వారా నియంత్రించబడాలి. మరియు మానవులు బైబిలు ప్రమాణములతో సంఘర్షించు ప్రతిసారి నిర్లక్ష్యమును చూపుతారు.

ఇది లేఖనములో మరలా మరలా కనుపరచబడుటను మనము చూస్తాము. ఉదాహరణకు, యేసు దినములలోని యూదా నాయకత్వము దేవాలయ ప్రాంగణములో రూకలు మార్చువారికి మరియు వర్తకులకు అనుమతినిచ్చింది. అయితే యేసు దీనిని చూసినప్పుడు, ఆయన కోపపడి, వారిని దేవాలయములో నుండి త్రోలివేశాడు, ఎందుకంటే మానవ నాయకత్వము దేవాలయ ప్రాంగణములలో లేఖన ప్రమాణముల యొక్క ఉల్లంఘనను అనుమతించింది. మత్తయి 21:12-13లో మనము ఈ కథనమును చదువుతాము:

> యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారినందరిని వెళ్లగొట్టి, రూకలు మార్చువారి బల్లలను గువ్వలమ్మువారి పీఠములను పడద్రోసి– నా మందిరము ప్రార్థన మందిరమనబడును అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను (మత్తయి 21:12-13).

వారు ఉల్లఖించిన యెషయా 56:7 దేవాలయము ప్రార్థన కొరకు సమర్పించబడాలని తెలుపు బైబిలు ప్రమాణమును బయలుపరచింది అని యేసు సరిగానే అర్థము చేసుకున్నాడు. అయితే దేవాలయ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రాంగణములు లౌకిక వర్తకములతో కలుషితము చేయబడుటకు యూదా నాయకత్వము అనుమతించిది. వారు దేవాలయమును "దొంగల గుహ"గా మార్చుచున్నారు అని యేసు వారిని ఖండించుట చాలా ఘాటుగా ఉన్నది. ఈ మాట యిర్మీయా 7:11 నుండి ఉల్లేఖించబడింది, అక్కడ ఇది దేవాలయములో దేవుని కేవలం పెదవులతోనే సేవించు విగ్రహారధికులు మరియు హింసాత్మక నేరస్తులను సూచిస్తుంది. తన క్రియలు మరియు మాటల ద్వారా, మానవ ప్రమాణము లేఖనమునకు విరుద్ధముగా ఉన్నప్పుడు ఏ మానవ నియమమును లేక సంప్రదాయమును పాటించుట అయినా పాపభరితమవుతుంది అని యేసు కనుపరచాడు.

ఏది ఏమైనా నైతిక ప్రమాణములన్నిటిని స్థిరపరచుటకు లేఖనము సమృద్ధిగలది. అయితే మనుష్యుల యొక్క నైతిక నియమములు బైబిలు ప్రమాణములను ప్రతిధ్వనించు వరకు మాత్రమే అర్థమైనవి మరియు ఇతరులకు వర్తిస్తాయి. కాని మానవ ప్రమాణములు బైబిలు ప్రమాణములకు విరోధముగా ఉన్నప్పుడు, ఒక క్రైస్తవుడు వాటిని తిరస్కరించబద్ధుడైయున్నాడు.

లేఖనము యొక్క సమృద్ధిని గూర్చిన సరియైన అవగాహనను మనస్సులో ఉంచుకొని, బైబిలు సమృద్ధి విషయములో ఉన్న కొన్ని అపార్ధముల వైపుకు మన దృష్టిని త్రిప్పవలసియున్నది.

## అపార్థములు

ఈ అపార్థములను మనము రెండు సామాన్యమైన విభాగములుగా విభజిద్దాము: మొదటిగా, లేఖనము యొక్క సమృద్ధిని అతిగా అంచనావేయు అభిప్రాయములు, మరియు రెండవదిగా, లేఖనము యొక్క సమృద్ధిని తక్కువ అంచనావేయు అభిప్రాయములు. లేఖనము యొక్క సమృద్ధిని అతిగా అంచనా వేయు కొన్ని అభిప్రాయములతో ఆరంభిద్దాము.

చిహ్నాత్మకముగా, లేఖనము యొక్క సమృద్ధిని అతిగా అంచనావేయువారు బైబిలు పట్ల బలమైన సమర్పణలను కలిగియుంటారు. అయితే చాలాసార్లు సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షత పట్ల వారు సరియైన సమర్పణలు లేకుండా ఉంటారు. ఫలితంగా, కొన్ని పరిస్థితులు మరియు ప్రజలను గూర్చి సరియైన జ్ఞానము లేకుండా నైతిక ప్రశ్నలకు లేఖనమును సరియైన రీతిలో అనువర్తించగలమని తప్పుగా నమ్ముతారు. నైతిక నిర్ణయములను తీసుకొనుట బైబిలును చదివి, దానిని పాటించుట అంత సులువైన పని అని వారు నమ్ముతారు. కాని వాస్తవానికి, మనము బైబిలునకు విధేయత చూపి దానిని అనువర్తించుటకు ముందు, దానిని అనువర్తించుచున్న ప్రజలు మరియు పరిస్థితులను గూర్చి మనము తెలుసుకొనియుండాలి. సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షతలలో దేవుడు మనకు ఈ సమాచారమును అనుగ్రహించాడు. ఈ రకముల ప్రత్యక్షతను మనము నిర్లక్ష్యము చేసినప్పుడు, లేఖనమును వ్యాఖ్యానించుటకు మరియు అర్థము చేసుకొనుటకు మనకు కావలసిన పరికరములను మనము నిర్లక్ష్యము చేయుచున్నాము.

అయితే తప్పిదములన్నీ బైబిలు యొక్క సమృద్ధిని అతిగా అంచనా వేయుట మీద ఆధారపడియుండవు. దానిని తక్కువ అంచనా వేయుట ద్వారా ఇంకా ఎన్నో తప్పిదములు వెలుగులోకి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వస్తాయి. జీవితములోని కొన్ని విషయములలో మాత్రమే మనలను నడిపించుటకు బైబిలు సమృద్ధిగలది అని, మరియు కొన్ని అంశముల మీద మాత్రమే అది మనకు నైతిక హెచ్చరికను ఇవ్వగలదు అని ఈ తప్పిదము సాధారణంగా సూచిస్తుంది. ఉదాహరణకు, అనేక నైతిక నియమములను బోధించుటకు సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షతలు సరిపోతాయని మరియు రక్షణ మార్గము వంటి ప్రాకృతిక మరియు అస్తిత్వ ప్రత్యక్షతలు మాట్లాడని అంశములను గూర్చి సమాచారమును ఇచ్చుట ద్వారా లేఖనము ఈ జ్ఞానమునకు మద్దతునిస్తుంది అని థామస్ అక్వినాస్ వాదించాడు. ఈ మధ్య కాలములో, ఏకసంబంధి స్వలింగ సంపర్కము, గర్భవిచ్ఛిత్తి, మరియు అనాయాసమరణము వంటి విషయములను గూర్చి బైబిలు మాట్లాడదు అని కొందరు వాదించారు.

మనము ఇంతకు ముందు చూసినట్లు, స్పష్టమైన లేక అస్పష్టమైన బోధనల ద్వారా, లేఖనములు మనకు నైతిక ప్రమాణముల యొక్క సంగ్రహమైన వ్యవస్థను అందిస్తాయి. ఈ భావనలో, ఆయన మహిమ కొరకు మరియు మన రక్షణ, విశ్వాసము, మరియు క్రైస్తవ జీవనము కొరకు దేవుని చిత్తమును బయలుపరచు విషయములో లేఖనము యొక్క సమృద్ధి అపరిమితమైనది. సాధారణ మరియు అస్తిత్వ ప్రత్యక్షతలో కూడా వీటిలో కొన్ని ప్రమాణములు ఉంటాయి, కాని లేఖనములో ప్రత్యక్షముగా లేక పరోక్షముగా కనిపించు అదనపు ప్రమాణముల కంటే ఎక్కువ ప్రమాణములను అవి కలిగియుండవు. బైబిలు జీవితములోని ప్రతి విభాగమును గూర్చి సమృద్ధిగా మాట్లాడుతుంది, కాబట్టి లేఖనము యొక్క ప్రమాణములను అనువర్తించుట ఎల్లప్పుడూ దేవుని పట్ల మనము కలిగియున్న నిజమైన బాధ్యత అయ్యున్నది అనునది ఇక్కడ విశేషమైయున్నది.

## నిశ్శబ్దత

ఈ సమయమందు, కొన్ని అంశముల విషయములో లేఖనము నిశ్శబ్దముగా ఉన్నది అని ప్రఖ్యాతిగాంచిన కాని పొరపాటైన ఆలోచనను గూర్చి మాట్లాడదాము, ఇది సద్భావనగల క్రైస్తవులు లేఖనము యొక్క సమృద్ధిని తక్కువ అంచనా వేయు అత్యంత సామాన్యమైన మార్గములలో ఒకటైయున్నది. విశేషముగా, జీవితములోని కొన్ని విషయముల కొరకు దేవుని చిత్తమును గూర్చి లేఖనము తగినంత సమాచారమును అందించదు కాబట్టి అవి నైతికముగా "మధ్యస్థము"గా ఉన్నాయని కొందరు క్రైస్తవులు తరచుగా బోధిస్తారు. చారిత్రికముగా, వీటిని *"అడియాఫోరా"* అని పిలచారు. ఈ అభిప్రాయం ప్రకారం వైరాగ్యమైన విషయములు వాటంతట అవే సరియైనవి కావు లేక తప్పులు కూడా కావు.

సంఘ చరిత్రలో చాలామంది ఆ అభిప్రాయమును హత్తుకొనినప్పటికీ, ఈ అభిప్రాయము లేఖన బోధనలకు భిన్నముగా ఉన్నది. ఉదాహరణకు, పురుషహీనమైన వస్తువులను గూర్చి వేదాంతవేత్తలు మధ్యస్థముగా లేక "తటస్థము"గా మాట్లాడినప్పటికీ, బైబిలు అవి మంచివి అని సెలవిస్తుంది. మానవాళి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాపములో పడిపోయిన తరువాత కూడా, అంతా మంచిగానే ఉన్నది అని పౌలు ఉద్ఘాటించాడు. 1 తిమోతి 4:4-5లో పౌలు వ్రాసినట్లు:

> దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది. కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొనినయెడల ఏదియు నిషేధింపతగినది కాదు; ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థనవలనను పవిత్రపరచబడుచున్నది (1 తిమోతి 4:4-5).

ఈ సందర్భములో పౌలు విశేషముగా ఆహారమును గూర్చి మాట్లాడాడు, అయితే ఇక్కడ నియమము మాత్రం మరింత విశాలముగా ఉండి, సృష్టి వారము చివరిలో దేవుడు స్వయంగా ప్రకటించిన విధముగా సర్వసృష్టికి వ్యాపించబడినది. ఈ కారణము చేత, పురుషహీనమైన వస్తువులు కూడా "మధ్యస్థమైనవి" కావు; అవి మంచివి.

కొందరు వేదాంతవేత్తలు రెండు లేక అంత కంటే ఎక్కువ మంచి వికల్పముల మధ్య ఎంపికల కొరకు "మధ్యస్థము," లేక *అడియాఫొర* అను పదమును కూడా అనువర్తించారు. ఎంపికలన్నీ మంచివి అయినప్పుడు, లేఖనము మనకు ఎంపిక చేసుకున్న దానికి మధ్యస్థము కలిగియుంటుంది అని వారు సూచించారు. అయితే దేవుడు కొన్ని మంచి నిర్ణయముల కంటే ఇతర మంచి ఎంపికలను ఎక్కువగా దీవిస్తాడు అని లేఖనము బోధిస్తుంది, మరియు లేఖనము కొన్నిసార్లు ఒక మంచి వికల్పము కంటే మరొక మంచి వికల్పమును ఎక్కువగా కొనియాడుతుంది. ఉదాహరణకు, 1 కొరింథీ. 7:38లో పౌలు ఇలా వ్రాశాడు:

> కాబట్టి తన కుమార్తెకు పెండ్లిచేయువాడు బాగుగా ప్రవర్తించుచున్నాడు, పెండ్లి చేయనివాడు మరి బాగుగా ప్రవర్తించుచున్నాడు (1 కొరింథీ. 7:38).

ఇక్కడ పౌలు మాట్లాడిన ఖచ్చితమైన పరిస్థితులను గూర్చి పండితుల మధ్య సమ్మతిలేదు అను విషయమును మనము గమనించాలి. అయితే వివాహము చేసుకొనుట మరియు వివాహము చేసికొనకపోవుట రెండూ మంచి వికల్పములేగాని, వివాహము చేసికొనకపోవుట మరి ఉత్తమమైన వికల్పమైయున్నది అని అతని మాటల ద్వారా స్పష్టమవుతుంది. ఈ భావనలో, మంచి ఎంపికల మధ్య మనము ఎన్నుకొనవలసి వచ్చినప్పుడు కూడా లేఖనము నిజముగా "మధ్యస్థమైనది" కాదు.

మన మొదటి పాఠములో, "మంచి"ని మనము దేవుని ఆశీర్వాదము పొందునదిగా, మరియు "చెడు"ను దేవుని ఆశీర్వాదమును పొందనిదిగా నిర్వచించిన విషయము మీకు జ్ఞాపకముండియుంటుంది. ఈ నిర్వచనము ద్వారా, మానవులలోని అంశములు అయితే మంచివి లేక చెడ్డవి అవుతాయి; ఏది కూడా మరియు ఎవ్వరు కూడా మధ్యస్థముగా లేక తటస్థముగా లేరు. అయితే దేవుడు దీవిస్తాడు లేకపోతే దీవించడు — వీటి మధ్య ఏమి లేదు. ఆయన దీవిస్తే, అది మంచిది; ఆయన దీవించకపోతే, అది చెడ్డది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అయినప్పటికీ, కొన్ని మాటలు, ఆలోచనలు మరియు క్రియలు కొన్ని సందర్భములలో మంచివి మరియు ఇతర సందర్భములలో చెడ్డవి అనునది కూడా నిజమే. ఉదాహరణకు, వివాహ జీవితములోల లైంగిక సంబంధములు మంచివి, కాని వివాహమునకు వెలుపల లైంగిక సంబంధములు దుష్టమైనవి. అయితే స్వయంగా లైంగిక అనుబంధములు మంచివి లేక చెడ్డవి కావు అని దీని అర్థము కాదు. బదులుగా, దేవుడు వాటిని సృజించిన విధానములో అవి మంచివైయున్నవి. అయితే వివాహము చేసుకొనని భాగస్వాములు లైంగిక సంబంధములను దుర్వినియోగం చేస్తారు, కాబట్టి వారి నేపథ్యములో అట్టి సంబంధములు చెడ్డవైయున్నవి.

చివరిగా, ఏ ఎంపికలు మంచివి లేక ఏవి చెడ్డవి అని నిర్ధారించలేని విషయముల కొరకు కొంత మంది వేదాంతవేత్తలు *అడియాఫొర* విభాగమును ఉపయోగిస్తారు. అయితే కనీసం పరోక్షముగానైనా లేఖనములు జీవితములోని ప్రతి కోణమును తాకుతాయి కాబట్టి, మనకు తెలియని విషయములను మనము మధ్యస్థమైన విషయములుగా పరిగణించకూడదు. మనము కొన్నిసార్లు ఏ ఎంపికలు, ఆలోచనలు, క్రియలు లేక వైఖరులు మంచివి మరియు ఏవి చెడ్డవో తెలుసుకొనలేము అని భావించుట నిజమే. అయితే అట్టి పరిస్థితులు దేవుని వాక్యములో సమృద్ధిలేమి వలన కలుగవు, లేక బైబిలు తటస్థ ఆలోచనను కలిగియుండుట వలన కాదుగాని, బైబిలు బయలుపరచిన సత్యమును ఎలా అనువర్తించాలో అర్థము చేసుకోలేకపోవుట లేక గుర్తించుటలో విఫలమగుట వలన కలుగుతాయి.

నైతిక వివేచనను పొందుటలో ఎదుర్కొను ఈ వైఫల్యము అనేక రూపములలో ఉంటుంది. మీకు జ్ఞాపకమున్నట్లయితే, నైతిక నిర్ణయములను తీసుకొనుటకు బైబిలు మాదిరిని ఈ విధంగా క్రోడీకరించవచ్చు:

> నైతిక తీర్పులలో ఒక వ్యక్తి ఒక పరిస్థితికి దేవుని వాక్యమును అనువర్తించుట భాగమైయున్నది.

మన నైతిక ప్రామాణికతలు, మన లక్ష్యములు, మరియు మన హేతువులు, లేక మరొక మాటలో, నిర్ణాయక, పరిస్థితుల మరియు అస్తిత్వ విషయములలో సరియైన అవగాహన కలిగి మనము నడుచుకోవాలి, సరియైన నైతిక నిర్ణయమును తీసుకొనుటలో విఫలమగుట ఈ దృక్కోణములను సరియైన రీతిలో సమీక్షించుటలో విఫలమగుట వలన కలుగుతుంది. మనము వ్యవహరించుచున్న లేఖన భాగములను మనము నిర్లక్ష్యము చేస్తాము లేక అపార్థము చేసుకుంటాము కాబట్టి మనము విఫలమవుతాము. నైతిక ప్రశ్నతో ముడిపడియున్న పరిస్థితిని మనము నిర్లక్ష్యము చేస్తాము లేక అపార్థము చేసుకుంటాము కాబట్టి మనము విఫలమవుతాము. ఒక విషయము యొక్క అస్తిత్వ మరియు వ్యక్తిగత అంశములను మనము నిర్లక్ష్యము చేస్తాము లేక సరిగా సమీక్షించము కాబట్టి మనము విఫలమవుతాము.

అన్ని సందర్భాలలో, ఒక నైతిక నిర్ణయమును గూర్చి సరియైన నిర్ధారణకు మనము రాలేనప్పుడు, ఆ నిర్ణయమును తీసుకొనుటకు కావలసినంత సమాచారమును దేవుడు బయలుపరచలేదు అని నిర్ధారించుట సరియైన పని కాదు. మరియు పరిస్థితి మధ్యస్థముగా ఉన్నది, కాబట్టి అనుసరించుటకు సరియైన మార్గము లేదు అని చెప్పుట కూడా సరియైన పని కాదు. బదులుగా, మనము చదువుతూ, అధ్యయనం చేస్తూ, ప్రార్థిస్తూ ప్రశ్నను పరిశోధించి, మనము చేయు తాత్కాలిక వివేచనల విషయములో తగినంత కృషి చేస్తూ, అంతిమ వివేచనను నిర్ణాయక, పరిస్థితుల, మరియు అస్తిత్వ విషయములు స్పష్టమగు వరకు నిలిపి ఉంచాలి.

## ముగింపు

ఈ పాఠములో లేఖనము యొక్క అనేక ప్రాముఖ్యమైన లక్షణములను మనము చూశాము. లేఖనము దైవికముగా ప్రేరేపించబడినది కాబట్టి, అది శక్తిగలది మరియు అధికారము గలది అని మనము చూశాము. లేఖనము మానవుల కొరకు వ్రాయబడింది కాబట్టి, అది స్పష్టమైనది, అవసరమైనది మరియు సమృద్ధిగలది అని కూడా మనము చూశాము.

క్రైస్తవ నీతిశాస్త్రమును అధ్యయనము చేయుచుండగా లేఖనము యొక్క లక్షణములను మనస్సులో ఉంచుకొనుట సహాయకరముగా ఉంటుంది. నిశ్చయముగా, నైతిక ప్రశ్నలకు జవాబు ఇచ్చు విషయములో బైబిలు అవశ్యమైయున్నది అని ఇది మనకు జ్ఞాపకము చేస్తుంది. జీవిత అంశములన్నిటి విషయములో అది అధికారికమైనది కాబట్టి, మరియు బైబిలు మాత్రమే జవాబు ఇవ్వగల అనేక ప్రశ్నలు ఉన్నాయి కాబట్టి మనము ఎల్లప్పుడూ దాని జవాబులను అన్వేషించాలి. నిశ్చయముగా, లేఖనము యొక్క లక్షణములను జ్ఞాపకముంచుకొనుట ఎంతో ప్రోత్సాహకరమైయున్నది ఎందుకంటే మనకు లాభమును చేకూర్చుటకు మరియు మనకు ఆయనను గూర్చి, ఆయన ప్రామాణికతలను గూర్చి బోధించుటకు దేవుడు లేఖనమును అనుగ్రహించాడు అని అది మనకు జ్ఞాపకము చేస్తుంది. మరియు చివరిగా, బైబిలు యొక్క నైతిక బోధనలు సమృద్ధిగలవి మరియు స్పష్టమైనవి కాబట్టి లేఖనము యొక్క లక్షణములు మన నైతిక నిర్ధారణల విషయములో మనకు నిశ్చయతను ఇస్తాయి. కాబట్టి, క్రైస్తవ నీతిశాస్త్రమును మనము అధ్యయనము చేయుచుండగా లేఖనము యొక్క లక్షణములన్నిటిని జ్ఞాపకముంచుకొనుట మరియు వాటి మీద ఆధారపడుట చాలా ప్రాముఖ్యమైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.